సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం
Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శుక్రవారం, 23 మే 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 144

పేజీలు: 08 | వెల: రూ.2:00


## ఫెమా నిబంధనలకు విరుద్ధంగా భూమి కొనుగోలు

### ఎమ్మెల్యే యశస్విని అత్త ఝాన్సీరెడ్డికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,మే22(సాక్ష్యం): పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఝాన్సీరెడ్డితో పాటు ఆమె భర్త రాజేందర్ రెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. ఝాన్సీ రెడ్డి 2017లో తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొన్నారు. ఫెమా నిబంధనలను ఉల్లంఘించి భూమి కొనుగోలు చేసిందని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి పాస్ బుక్ మంజూరు చేశారని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లకు సైతం హైకోర్టు



నోటీసులు జారీ చేసింది. భూమి విషయంలో విచారణ పూర్తి చేసి నివేదికను అందించాలని ఈడీ జాయింట్ డైరెక్టర్ కు నోటీసులు జారీ చేసింది హైకోర్టు. ప్రస్తుతం ఆమె పాలకుర్తి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని ఝాన్సీ రెడ్డి భావించారు. అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ ఝాన్సీ రెడ్డిని రంగంలోకి దించేందుకు

మిగతా 6 లో..




# సంపాదకీయం

## ప్రకృతి విధ్వంసంతో అత్యంత ప్రమాదం !

ధర్మో రక్షతి రక్షితః..ఇది భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. ధర్మాన్ని మనం కాపాడితే అది మనలను రక్షిస్తుంది. అలాగే ప్రకృతిని మనం కాపాడుకుంటేనే మనకు మనుగడ ఉంటుంది. భారతీయ సనాతన ధర్మం అంతా ప్రకృతిని పూజించడం, జీవ వైవిధ్యం గురించి వివరించడం జరిగింది. గాలి,నీరు, భూమి, ఆకాశం, అగ్ని అని పంచభూతాలను పూజించాలన్నది అందుకే. అంటే ఇవి మనిషి మనుగడకు తోడ్పడుతాయి కనుక వాటిపట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని భారతీయ సంస్కృతి చెబుతోంది. అంటే పూజించడమనే కాదు..రక్షించడం..కాపాడుకోవడం అన్న పరమార్థం ఉంది. చెట్టును, పుట్టను పూజించడం వెనక ఉన్న మర్మం కూడా ఇదే. జీవవైవిధ్యం అనగా భూమిపైగల వివిధ రకాల జీవజాతులను రక్షించుకోవడం. జీవవైవిధ్యం కానాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అపారమైన విలువ కలిగిన ఆస్తిని కాపాడిన వారం అవుతాం. అందుకు ప్రధానంగా పంచభూతాలను రక్షించడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి విధ్వంసం మొదలైన తరవాతనే మానవాళికి ముప్పు ఏర్పడిందని గుర్తించాలి. కరోనాలాంటి వైరస్‌లు వచ్చినా తట్టుకునే స్థితిలో మనం లేమంటే..అందుకు మనం ప్రకృతిని నాశనం చేయడమేని తెలుసుకోవాలి. మానవ తప్పిదాల కారణంగా లేదా విధ్వంసం కారణంగా జీవజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి జీవవైవిధ్యం నశించిపోతోంది. జీవవైవిధ్యం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, జీవవైవిధ్యంపై ప్రజలలో అవగాహనను పెంచటానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మే22 న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని' జరుపు కోవాలని నిర్ణయించింది. మనం పూజా పునస్కారాలతో మన ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేశాం. దీనిని తరవాతి తరం వారు ఈ పూజలేంటని విస్మరిస్తూ వచ్చారు. అంటే మనకు జీవనాధారంగా ఉన్న ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ వస్తున్నాం. భారతీయ సంస్కృతిలో జీవవైవిధ్యాన్ని పూజించటం, దైవస్వరూపంగా భావించటం గొప్పవిషయం. అందులో భాగంగానే చెట్లు,చేమ, పశుపక్ష్యాదులను పూజించటం జరుగుతోంది. జీవవైవిధ్యంలోని జీవజాతులు వివిధ రకాల సేవలను, ప్రయోజనాలను మానవ జాతికి, పర్యావరణానికి అందిస్తాయి. ఉదాహరణకు మానవులు, ఇతర జీవజాతుల జీవనక్రియలో భూమిపై విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలను భూమిలోని సూక్ష్మజీవులు కృశింపచేసి భూమిని సారవంతం చేయుటలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ పర్యావరణ సేవలను కేవలం సూక్ష్మజీవులు మాత్రమే నిర్వహించ గలవు. జామకాయ, ఆపిల్, ఉసిరి, కూరగాయలు వంటివి ఆహారంగా పనికి వస్తాయి. అదేవిధంగా వేప, తులసి మొదలగువాటిని ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ జీవజాతులు ఒక నిర్దిష్టమైన పనికి లేదా పర్యావరణ సేవలకు ఉపయోగపడతాయి. అదేవిధంగా కొన్ని నిర్దిష్టమైన జంతువులు మాత్రమే మానవులు ఆహారంగా తినటానికి అనువైనవి. ఉదాహరణకు కోడిమాంసం, గొర్రె, పొట్టేలు మాంసం, జలచరాలు అయిన చేపలు మొదలగునవి తినటానికి అనువైనవి. ఇవి ఆరోగ్యానికి మంచిది. మానవ ఆహారం 80 శాతానికి పైగా మొక్కల ద్వారా అందుతోంది. ఆవు పాల ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఆవుపాల ఉత్పత్తులకు విశిష్ట స్థానం కలదు. ముఖ్యంగా చిన్న పిల్లలకి ఆవుపాలు ఎంతో మేలుచేస్తాయి. ఆవు నెయ్యి మెరుగైన జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచటమే కాక ముఖ్యమైన విటమిన్లను కలిగి ఉంటుంది. ఆవు పాల ఉత్పత్తుల ను హిందూమత పూజా కార్యక్రమాలలో, శుభ కార్యక్రమాలలో విరివిగా వాడడానికి కారణం ఇదే. భారతీయ సంస్కృతిలో ఆవు ఒక భాగం. ఆవు జీవవైవిధ్యంలో అత్యంత ప్రయోజనకరమైన జంతువు. ఆవు పాలే కాదు దాని పేడ, మూత్రం కూడా ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవవైవిధ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆవును చంపి మాంసాహారంగా తీసుకోవడం వల్ల మన ప్రకృతిని మనమే ధ్వంసం చేస్తున్నాం. ఆవును పూజించాలన్న ఓ బృహత్తర కార్యక్రమం వెనక కేవలం జీవవైవిధ్య పాత్ర ఉందని చెప్పాలి. ఈ క్రమంలో పశుమాంసానికి అలావాటు పడడం వల్ల వాటి ఉత్పత్తి తగ్గిపోతోంది. పాలు ఇచ్చే సాధు జంతువులు అయిన గేదె,ఆవులు సంఖ్య తగ్గిపోవటం వలన డిమాండ్‌కు తగినవిధంగా పాల ఉత్పత్తి ఉండటం లేదు. జీవవైవిధ్యం నశిస్తే మానవ జాతి కూడా నశిస్తుంది. పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న పశువులను మాంసంగా వినియోగించరాదన్న డిమాండ్ వెనక ఉన్న పరామర్థాన్ని గుర్తించాలి. గోవును పూజించాలన్న పూర్వీకుల ఆచారం వెనక ఎంతటి పరిశోధన ఉందో గమరనించాలి. మాంసాహారం తప్పు కాదు. కానీ సమాజానికి అత్యంత అవసరమైన జంతువులను తినడం సరైనది కాదు. ప్రజలు జీవవైవిధ్యానికి ఏది ముఖ్యమో, ఆహారానికి ఏది అవసరమో శాస్త్రీయంగా ఆలోచించాలి. జీవవైవిధ్యం మనుగడ సాగించగలదు. తద్వారా మానవాళి భూమిపై ఆనందంగా జీవనం కొనసాగించగలదు. జీవవైవిధ్య విధ్వంసం వల్లనే కరోనా వైరస్, సార్స్, ఎబోలా వంటి వ్యాధులు జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తున్నాయి. జీవవైవిధ్యం కోల్పోతే లేదా విధ్వంసానికి గురయితే మానవులు ఆరోగ్యంతో సహా అన్నింటినీ కోల్పోతారు. కాబట్టి, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతి వనరులను కేవలం పారిశ్రామిక అవసరాలు తీర్చే వ్యాపార వస్తువులుగా చూడరాదు. మానవుని అనాలోచిత చర్యల వల్ల వాతావరణంలో కలుగుతున్న మార్పులు తోడయి, భూమ్మీద నివశిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వినియోగించుకుంటూ, కలుషితాలను తిరిగి ప్రకృతిలోకి విడుదలచేయటం జరుగుతున్నది. నిత్యం పెద్దయెత్తున్న వెదజల్లబడుతున్న కలుషితాలు, విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూవాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతుంది. పెరుగుతున్న భూతాపం, భూమ్మీద నివశిస్తున్న సకల జీవరాశుల మనుగడను తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుంది. అందుకే మానవ మనుగడలో అత్యంత కీలకమైన పాత్రను పోషించిన జీవరాశలను రక్షించు కోవాల్సిన భాద్యత సమస్త మానవాళిపైన ఉంది. అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న పర్యావరణ వినాశకర కార్యక్రమాల వల్ల జీవవైవిధ్యం అత్యంత వేగంగా విధ్వంసానికి గురవుతున్నది. దీనికి మనమే రక్షకులుగా నిలవాలి. పర్యావరణాన్ని కాపాడాలి. ప్రకృతిని రక్షించుకోవాలి. అప్పుడే మానవమనుగడ సాగుతుంది.

# కేసీఆర్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు



మూడవపేజీ తరువాయి..

కవిత ధిక్కార స్వరం వినిపించారు. పార్టీ తీరుపై నేరుగా కేసీఆర్‌కే ప్రశ్నలు సంధించారు. తన సందేహాలను వ్యక్తం చేస్తూ గురువారం నాడు కేసీఆర్‌కు సంచలన లేఖ రాశారు. ఈ లేఖలో బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ వ్యవహారాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇంకా ఈ లేఖలో ఆమె కేసీఆర్‌కు ఎలాంటి ప్రశ్నలు సంధించారనే వివరాలను చూస్తే, పార్టీ తీరుపట్ల ఆమె అసమనంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపితో అంటకాగేలా వ్యవహారాలు ఉన్నాయని ఆమె భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నిర్ణయాలు, వ్యవహారాల పై సూటిగా ప్రశ్నలు సంధిస్తూ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. పార్టీ లీడర్స్‌కి యాక్సెస్ ఇవ్వడం లేదంటూ కవిత తన లేఖలో ఆరోపించారు. మై డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖ రాసిన కవిత.. బీజేపీతో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తన సందేహాలను వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తు అంశంపై సిల్వర్ జూబ్లీ సభలో కూడా క్లారిటీ ఇవ్వలేదన్నారు. బీజేపీ మీద రెండు నిమిషాలే మాట్లాడారని.. ఆ పార్టీపై ఇంకా బలంగా మాట్లాడాల్సిందని కవిత అభిప్రాయపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటారేమో అనే చర్చ మొదలైందన్నారు. తాను సఫర్ అయ్యాను కదా.. బహుశా అందుకని కావొచ్చు అని కవిత తన లేఖలో పేర్కొన్నారు. బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాల్సిందని కవిత తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్‌పై గ్రాస్‌రూట్స్‌లో నమ్మకం పోయిందన్న కవిత.. బీజేపీ ఆల్టర్‌నేటివ్ అనే ఆలోచనను మన కేడర్ చెబుతోందన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా.. బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కేసీఆర్ యాక్సెస్ దొరకడం లేదని, సెలెక్టివ్ యాక్సెస్ అని జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యే స్థాయి నేతలు బాధపడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండేలా ప్రయత్నించండి అంటూ కూడా సూచనలు చేశారు. వరంగల్ సభలో ఉద్యమ నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. 2001 నుంచి మీతో ఉన్నవారికి మాట్లాడే అవకాశం ఇస్తే బావుండేది. పాత ఇన్‌చార్జ్‌లకే బాధ్యతలు ఇవ్వడం కూడా కేడర్‌కు నచ్చలేదు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవారికి.. నేరుగా పార్టీ ఆఫీసు నుంచే బీ ఫామ్స్ ఇవ్వాలి. వరంగల్ సభలో ఉర్దూలో మాట్లాడలేదు, వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారు.' అని కవిత తన లేఖలో సంచలన అంశాలను ప్రస్తావించారు. వాస్తవానికి కవిత అమెరికాకు వెళ్లడానికి ముందే కేసీఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ నేత సామ రామ్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఈ అంశాన్ని హైలెట్ చేశారు. ఇప్పుడు ఆ లేఖ వ్యవహారం నిజమని తేలింది. లేఖలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే సామ చెప్పినట్లుగా కేసీఆర్ ఫ్యామిలీలో ఏదో నడుస్తోందనే అనుమానం మరింత బలపడుతోంది. అంతా కెటిఆర్ పెత్తనం సాగుతోందని, కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇకపోతే ఫ్యామిలీలో కెసిఆర్‌ను పక్కన పెట్టారని, కెటిఆర్ అంతా తానై కెసిఆర్‌ను కూడా పట్టించుకోవడం లేదన్న పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వాదనలకు కూడా బలం చేకూరింది.

# దీటుగా బదులిచ్చాం

మూడవపేజీ తరువాయి..

ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు. 'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునికీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు



మూడవపేజీ తరువాయి..

కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సీఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ ? యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఏసీ/నాన్‌ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎ÷-లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి-కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి భూపతి శ్రీనివాస వర్మ, ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన 103 రైల్వే స్టేషన్లలో వరంగల్, బేగంపేట్, కరీంనగర్ స్టేషన్లను ప్రారంభించడం గర్వకారణమన్నారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి శ్రేణిలో భాగమే అని ఆమె తెలిపారు. రైల్వే స్టేషన్లను అత్యాధునిక సదుపాయాలతో పునఃనిర్మాణం చేసి, సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో!?

మూడవపేజీ తరువాయి..

ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. ప్లలెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ది జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రెవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు.

# గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

మూడవపేజీ తరువాయి..

మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఏయే సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలో ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ స్వయంగా సంతకం చేసిన ఫొటో కాపీలు తీసుకురావాలని సూచించింది. హాజరు కాలేని అభ్యర్థులు, వెబ్ ఆప్షన్స్ సరిగా నమోదు చేయని వారిని అనర్హులుగా ప్రకటించి.. ఖాళీలు మిగిలిన సందర్భంలో అవసరమైతే అదనంగా ఇతర అభ్యర్థులను ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తామని టీజీపీఎస్సీ పేర్కొంది.

# కృష్ణా నుంచి ఏపీ, తెలంగాణ అవసరాలకు నీరు

మూడవపేజీ తరువాయి..

కోసం సాగర్ కుడి కాల్వ నుంచి రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. శ్రీశైలంలో జులై నెలాఖరు వరకు 800 అడుగుల కనీస మట్టం కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# పాక్ ఉగ్రవాద చర్యలకు మద్దతు ఇవ్వొద్దు

మూడవపేజీ తరువాయి..

విధానంగా ఉపయోగించుకోకుండా పాకిస్తాన్‌ని నిరోధించడానికి, దశాబ్దాలుగా ఆశ్రయం ఇస్తున్న ఉగ్రవాద ఎకో సిస్టమ్‌పై విశ్వసనీయమైన, ధ్రువీకరించదగిన చర్యలు తీసుకోవాలని న్యూఢిల్లీ టర్కీని కోరింది. 'పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం మానేయాలని మరియు దశాబ్దాలుగా అది పెంచి పోషిస్తున్న ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థపై విశ్వసనీయమైన,ధృవీకరించదగిన చర్యలు తీసుకోవాలని టర్కీ గట్టిగా కోరుతుందని మేము ఆశిస్తున్నాము. సంబంధాలు ఒకరి ఆందోళనలకు మరొకరి సున్నితత్వంపై ఆధారపడి ఉన్నాయి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత టర్కీ, పాకిస్తాన్‌కి మద్దతు ఇచ్చింది. భారత్ పై దాడి చేయడానికి పాకిస్తాన్ టర్కీ తయారీ డ్రోన్లను ఉపయోగించింది. ఇదే కాకుండా, వీటిని ఆపరేట్ చేయడానికి ఇద్దరు టర్కిష్ వ్యక్తుల్ని నియమించింది. అయితే, భారత్ జరిపిన దాడుల్లో టర్కీ డ్రోన్లు ధ్వంసం కావడంతో పాటు ఇద్దరు వ్యక్తులు కూడా మరణించారు. ఈ నేపథ్యంలోనే భారత్, టర్కీ మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. టర్కీ నుంచి భారత్‌కి దిగుమతి అయ్యే ఆపిల్స్‌ని భారత వ్యాపారులు కొనడం లేదు. దీంతో పాటు టర్కీకి వెళ్లే టూరిస్టుల సంఖ్య చాలా తగ్గింది. ఇదే కాకుండా, ఎయిర్ పోర్టు గ్రౌండింగ్ సేవలు అందించే, టర్కీకి చెందిన సంస్థ సెలిబి అనుమతిని రద్దు చేసింది.

# కాళేశ్వరం కమిషన్ వ్యవహారం

మూడవపేజీ తరువాయి..

రాలేమని తప్పించుకుంటారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కమిషన్ ముందు హాజరు కావాలని, నిజాయితీ నిరూపించుకోవాలని మంత్రులు , కాంగ్రెస్ నేతలు డిమాండ చేస్తున్నారు. జూన్ 5న కెసిఆర్ హాజరు కావాల్సి ఉంది. కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5వ తేది లోపు కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాం హౌస్‌లో హరీష్‌రావు భేటీ అయ్యారని అంటున్నారు.

# సీఎం ఓఎస్డీ పేరుతో బెదిరింపులు

## మాజీ రంజీ క్రికెటర్ నాగరాజు అరెస్ట్

హైదరాబాద్,మే22(సాక్ష్యం): సీఎం రేవంత్‌రెడ్డి ఓఎస్డీ పేరుతో బెదిరింపులకు పాల్పడుతోన్న ఆంధ్రా మాజీ రంజీ క్రికెటర్ బుడుమూరు నాగరాజును హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా పొలాకి మండలం యవ్వారిపేటకు చెందిన నాగరాజు ర్యాపిడో, కంట్రీ డిలైట్ ఎండీలకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. తాను సీఎం ఓఎస్డీ అని చెప్పుకొంటూ పలు రియల్ ఎస్టేట్ కంపెనీల ఛైర్మన్‌లకు వాట్సాప్ మెసేజ్‌లు పంపాడు. ఓఎస్డీ పేరుతో నాగరాజు ఫేక్ ఈ మెయిల్ క్రియేట్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళంలో నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. గతంలో కోడెల శివరాంపై తప్పుడు కేసులు పెట్టి.. ఈ మధ్యే వాటిని వెనక్కి తీసుకున్నాడు. 2023లో శ్రీకాకుళంలో 22 కిలోల గంజాయి తరలిస్తుండగా పోలీసులు నాగరాజును అరెస్టు చేశారు.

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 23 మే 2025

సంపుటి: 16 | సంచిక: 144
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

WWW.SAKSHYAM.COM



## కృష్ణా నుంచి ఏపీ, తెలంగాణ అవసరాలకు నీరు

ఆదేశాలు ఇచ్చిన కృష్ణాయాజమాన్య బోర్డు

హైదరాబాద్,మే22(సాక్ష్యం): వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలంలో 800 అడుగులు, సాగర్‌లో 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొంది. ఏపీ అవసరాల

మిగతా 2 లో..



## గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

షెడ్యూల్ విడుదల చేసిన టీజీపీఎస్సీ

హైదరాబాద్,మే22(సాక్ష్యం): గ్రూప్-2 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ నెల 29 నుంచి జూన్ 10 వరకు ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు; అలాగే..

మిగతా 2 లో..




# దీటుగా బదులిచ్చాం

## పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం



- ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాం
- సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం
- ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతులు
- మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ
- రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం

జయపుర,మే22(సాక్ష్యం): మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రపంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి

మిగతా 2 లో..

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

- ప్రభుత్వం సహకరిస్తే.. మరింత త్వరగా పూర్తి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది
- కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
- అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్
- అభివృద్ధిలో భాగమే రైల్వేల ఆధునీకరణ
- వరంగల్ స్టేషన్ ప్రారంభోత్సవంలో డీకే అరుణ



హైదరాబాద్,మే22(సాక్ష్యం): తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి

మిగతా 2 లో..

# కేసీఆర్ ఫ్యామిలీలో భగ్గుమన్న విభేదాలు

- పార్టీలో పనితీరుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసహనం
- బీజేపీకి చేరువవుతున్న తీరును తప్పుపట్టిన కవిత
- పార్టీలో ఎవరికీ అందనంత దూరంగా కేసీఆర్ తీరు
- పార్టీ రజతోత్సవ సభలో సీనియర్లకు దక్కని ప్రాధాన్యం
- కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ లేఖను సంధించిన తనయ

హైదరాబాద్,మే22(సాక్ష్యం): బిఆర్‌ఎస్ ఫ్యామిలీలో విభేదాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పదపదే చేస్తున్న ఆరోపణలు నిజం చేస్తూ కవిత రాసిన లేఖతో బటటబయలు అయ్యింది. దీంతో ఇప్పుడు బిఆర్‌ఎస్‌లో ఏం జరుగుతోందన్న వాదన జరుగుతోంది. తాజాగా తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా బిఆర్‌ఎస్ పార్టీలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్‌ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీరుపట్ల ఎమ్మెల్సీ

మిగతా 2 లో..



# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో!?

- కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో
- కేసీఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు
- వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు
- అందాల పోటీలతో దుబారా ఖర్చులు
- పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,మే22(సాక్ష్యం): కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు.ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్

మిగతా 2 లో..




# ధాన్యం రైతుల దైన్యం!!

- రోజులతరబడి పడిగాపులతో నష్టం
- అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం రాసులు
- సకాలంలో కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం



నిజామాబాద్,మే22(సాక్ష్యం): జిల్లాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి

మిగతా 6 లో..

## పాక్ ఉగ్రవాద చర్యలకు మద్దతు ఇవ్వొద్దు

టర్కీకి ఘాటుగా హెచ్చరించిన భారత్

న్యూఢిల్లీ,మే22(సాక్ష్యం): పాకిస్తాన్‌కి ఇటీవల కాలంలో టర్కీ మద్దతు ఇవ్వడంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. టర్కీకి బలమైన సందేశాన్ని పంపింది. పాకిస్తాన్ నుంచి వస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని పరిష్కరించడానికి టర్కీ పనిచేయాలని భారత్ ఆశిస్తున్నట్లు ప్రభుత్వం గురువారం తెలిపింది. ఉగ్రవాదాన్ని దేశ

మిగతా 2 లో..



# హైదరాబాదును ప్రపంచ నగరంగా తీర్చిదిద్దుతాం

- ఎన్ని నిధులు వెచ్చించడానికైనా సిద్ధం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- పాత నగరం అభివృద్ధి పురోగతిపై సమీక్ష
- హాజరైన హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం

హైదరాబాద్ (సాక్ష్యం): హైదరాబాద్ మహానగరాన్ని ప్రపంచ నగరంగా తీర్చిదిద్దడానికిహెవిన్ని నిధులైన వెచ్చించడానికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పాత నగరం అభివృద్ధి పురోగతి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహా మేరకు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నిర్వహించిన ఈ సమావేశానికి హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని

మిగతా 6 లో..

## కాళేశ్వరం కమిషన్ వ్యవహారం

మరోమారు కేసీఆర్‌తో హరీష్ మంతనాలు

గజ్వేల్,మే22(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ నోటీసులపై మామ-అల్లుడు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. కెసిఆర్‌తో ఫామ్‌హౌజ్‌లో భేటీ అయిన హరీష్ రావు సుదీర్ఘ చర్చలు జరిపారు. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, కమిషన్ ముందు కేసీఆర్, హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా? లేదా ఆరోగ్యం సరిగా లేదు..

మిగతా 2 లో..

# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు

- -జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్
- -సంఘాన్ని బలోపేతం చేయండి
- -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

జగిత్యాల, మే 22(సాక్ష్యం న్యూస్): రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉ ండాలన్నారు. చిన్న,పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున



టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక కమిటీ ఏర్పాటు: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు(సూర్య), ఎ. కిషన్ రెడ్డి(ప్రజాపక్షం), ఆర్.శ్రీనివాస్(మనం), రాగం రమేష్(నేటి కేసరి), ఎ.లింగారెడ్డి(పృథ్వీ న్యూస్)సభ్యులుగా ఉన్నారు.

## తెలంగాణలో మూడు రైల్వే స్టేషన్ ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : తెలంగాణలో మూడు రైల్వే స్టేషన్లను వర్చువల్ గా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. అమృత్ భారత్ స్కీములో భాగంగా అభివృద్ధి పరిచిన వరంగల్, కరీంనగర్, బేగంపేట్, రైల్వే స్టేషన్ ను గురువారం పునర్: ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రీ డెవలప్ చేసిన



103 అమృత్ భారత్,రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేశారు.రాజస్థాన్ లో ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ కార్యక్రమానికి హాజరైన ప్రధాని దేశవ్యా ప్తంగా అన్ని స్టేషన్లను ఒకేసారి వర్చువల్ గా ప్రారంభించారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం 25..41 కోట్ల నిధులతో అమృత భారత్ పథకం కింద వరంగల్ రైల్వే స్టేషన్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అంతర్జా తీయ ప్రమాణాలకు దీటు గా వరంగల్ రైల్వే స్టేషన్ రూపుదిద్దారు. కాకతీయుల కలలు. స్టేషన్లో ప్రయాణికు లను ఆకట్టుకున్నాయి.

ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీని వాస్ వర్మ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఇతర రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ గళ్ళ అరుణ, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, రైల్వే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ , ఏసీ ఎమ్ శ్రీరామ్ మూర్తి, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

**జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి మే.22 (సాక్ష్యం న్యూస్): ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ బి రవి రాథోడ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎపిడమిక్ టీం తో రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మండల పరిధిలో ఎపిడమిక్ టీమ్ లను






ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, మూడు నెలల ముందు మందులు తెప్పించుకోవాలని, స్టాఫ్ అంతా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. జాతీయ కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్, విస్తృత వ్యాధి నిరోధక టీకాలు, సమీక్షిస్తూ జిల్లాలో డెలివరీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, సి సెక్షన్ రేట్ తగ్గించాలని, వర్షాకాలంలో వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారులు,ఫార్మసిస్టులు, స్టాఫ్ తో సమీక్షించి మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ డిస్పెన్సరీ స్టాఫ్ అందరు కూడా సమయపాలన పాటించాలని ఆయుష్ మందులను కూడా పంపిణీ చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి.రాజు,పురుషోత్తం, శారద, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శ్రీరామ్,సిసి అనిల్, హెచ్ వో లు లోకియా, స్వామి, డిపిఓ నీలోహన, డి డి ఎం రాజ్ కుమార్, ఎపిడి మాలోజిస్ట్ రవి,సపోర్టింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

అల్వాల్ మే 22 (సాక్ష్యం న్యూస్) : అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల అనుసారము సత్య సాయి ఎన్ క్లేవ్ లో 45 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నరసాగౌడ్, రాఘవేంద్ర, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, జమందర్, జెడి నర్సింగ్, మురళి గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు గొప్పవి, విద్యతోనే ఉన్నత విలువలు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 22 (సాక్ష్యం న్యూస్): విద్య మాత్రమే జీవితాల్లో వెలుగులను తెస్తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జీవితమంతా దళితుల అభివృద్ధికి కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా నేడు భాగ్యరెడ్డి వర్మ జయంతిని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ



సందర్భంగా గురువారం రోజున కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక మార్పు కోసం చాలా మంది గొప్ప నాయకులు కృషి చేయడం జరిగిందని అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు సంబంధించిన చాలా మంది నాయకులకు గుర్తింపు రాలేదని వాళ్ళల్లో భాగ్యరెడ్డి వర్మ గారు ఉన్నారని దళితులపట్ల వివక్ష వీడాలని దానికి విద్యమాత్రమే మార్పు తీసుకోస్తుందనే



సంకల్పం తో 1910నుండి 1930 సంవత్సరాల మధ్యలో ఎన్నో స్కూళ్ళు ను వారు నెలకొల్పి ప్రారభించడం జరిగిందని, మూఢ నమ్మకాలను తగ్గించాలనే ఉద్దేశ్యం తో సొంతంగా ఒక సామాజిక సంస్థను నెలకొల్పి ప్రజల్లో చైతన్యానికి నాంది పలికారని ఎటువంటి విద్యాప్రమాణాలు లేని ఆ కాలంలోనే వారు వీటన్నిటి మీద పోరాటం చేయడం జరిగిందని కావున ఇటువంటి మహెూన్నత వ్యక్తులను స్మరించుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొంది కృషి చేయాలని అన్నారు. గురుకులాలలో పిల్లలను గొప్పగా తీర్చిదిద్దవచ్చు అని వాటి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉ ఒటుందని ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని అని చెప్పిన మొదటి వ్యక్తి నూకల రాంచంద్ర రెడ్డి అని అన్నారు. ఇటువంటి మహనీయులను తెలంగాణ ఏర్పడిన తరువాత వారి సేవలను గుర్తుకు చేసుకుని వారి ఆశయాలు నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని అధికారులు, ఉద్యోగులు వారు చేసిన కృషి, వారి ఆశయాలను ప్రేరణ పొంది వారు చూపిన మార్గం లో నడిచే ప్రయత్నం చేసి అందులో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తూ భాగ్యరెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇటువంటి గొప్ప నాయకుల చరిత్ర తెలుసుకుంటూ వారు చూపిన మార్గంలో నడిచినపుడే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిఎం.నరసింహస్వామి,జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేస్తూ వెంట వెంటనే రైస్మిల్లులకు తరలించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేస్తూ వెంట వెంటనే రైస్మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లర్లుహొ దిగుమతి చేసుకోవడంలోహొరైతులు ఇబ్బంది పడుతున్నారనే అంశం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో దాదాపు 2 లక్షలహొమెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1,22,372 మెట్రిక్ టన్నుల ధాన్యం 25, 923 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.తదుపరి



మిల్లుకు కేటాయించే ధాన్యాన్ని త్వరగా దించుకొని సహకరించాలని కోరారు.గన్ని సంచుల విషయంలో ఎలాంటి సమస్యలేదని, తగినంతగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిల్లాలోహొమొత్తం కొనుగోలు సెంటర్లు 206 కాగా రబీ సీజన్లో 187 సెంటర్లు ప్రారంభించుకోవడం జరిగిందనిహొ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ కొనుగోలు సెంటర్ల లో రైతులు ధాన్యాన్ని తీసుకురావడం జరుగుతున్నదని, ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్నిహొమిల్లర్లు దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలో 83 మిల్లులకు ట్యాగింగ్ చేయడం జరిగిందని, ట్యాగింగ్ చేసిన మిల్లులకు కొనుగోలు సెంటర్ల నుంచి ధాన్యాన్ని లారీ ట్రాన్స్పోర్ట్ ల ద్వారా చేర్చుటకు 5 ట్రాన్స్పోరటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతము ఒక్కో ట్రాన్స్పోర్ట ర్ 27 లారీల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు చేరుస్తున్నారని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల అదనంగా లారీలను కేటాయించి ట్రాన్స్పోర్ట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిఒ నీరజ, డిఎఓ అనురాధ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్స్ సంధ్యారాణి, డి ఏ ఓ సురేఖ, రైస్ మిల్లర్లు , సంబంధిత శాఖల అధికారులు మిల్లర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో చిత్తశుద్ధి లేని రాష్ట్ర ప్రభుత్వం

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
### క్షేత్ర స్థాయిలో తడిసిన ధాన్యం రాశులను పరిశీలించిన పెద్ది

ఖానాపురం మే22 ( సాక్ష్యం న్యూస్ ) : వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో తడిసిన వరి ధాన్యం రాశులను గురువారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్న మాటలకు క్షేత్రస్థాయిలో జరిగే పనులకు ఏమాత్రం పొంతనలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నను నరకయాతన పెడుతుందనేది వాస్తవమన్నారు.పాఖాల ఆయకట్టు కింద సాగైన వరిపంట వడగండ్ల వాన , అకాల వర్షాలతో రైతు నష్టపోతే నష్ట పరిహారం అందివ్వలేని దద్దమ్మ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. రైతు బంధు ఇవ్వకున్న పంట నష్టపోయిన బాధలు భరించి చేతికొచ్చిన పంటను అమ్ముకుందామంటే తరుగు,మాయిశ్చర్ అంటూ 5కిలోలు కొత విదిస్తున్నారన్నారు. కొర్రిలు పెట్టి ధాన్యం కొనుగోలులో జాప్యం చేయడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని ,గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి ముద్దయ్యాయన్నారు. సన్న ధాన్యం కొనే దిక్కులేదు.బోనస్ అన్నది బోగస్ అని విమర్శించారు.ఇప్పటికే 936కోట్లు విడుదల చేయాల్సిన ప్రభుత్వం ఈసీజన్ లో ఒక్కపైస రిలీజ్ చేయలేదన్నారు. కుట్ర పూరితంగా 10-15 సంవత్సరాల అనుభవం ఉన్న కొనుగోలు కేంద్రాలను తీసేసి కాంగ్రెస్ పార్టీ వారు సిండికేటుగా ఏర్పడి అధికారపార్టీ నాయకులకే కొనుగోలు కేంద్రాలను అప్పగించారన్నారు. ఈతతంగం అంతటికి కారణమైన జిల్లా కలెక్టర్ , పౌర సరఫరాల జిల్లా అధికారి ,సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ , అడిషనల్ కలెక్టర్ ,డీసీఓ ,జిల్లా వ్యవసాయ అధికారి పూర్తి బాధ్యత వహించాలని బీఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. సివిల్ సప్లయ్ నుంచి కాంగ్రెస్ నాయకుల ఖాతాలోకి 4 నుంచి 5కోట్ల రూపాయలు కమీషన్ రూపంలో జమా అవుతున్నాయన్నారు. ధాన్యం తడిసి నష్టపోతున్న రైతులను క్షేత్రస్థాయిలో సందర్శించి పరామర్శించే తీరిక అధికార పార్టీ ఎమ్మెల్యేకు ,నాయకులకు లేదని ఆరోపించారు. పెళ్ళిలకు పేరంటాలకు ,విందులకు ,వినోదాలకు సమయం ఉన్న ఎమ్మెల్యేకు నష్టపోయిన రైతులను పలికరించడం గాని తడిసిన ధాన్యం రాశులను క్షేత్రస్థాయిలో చూసిన దాఖలాలు లేవు అని విమర్శించారు. అనాడు నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో క్షేత్ర స్థాయిలో అధికారులు , బీఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు ,నాయకులు రైతన్నకు అండగా నిల్చున్నామన్నారు. అనాడు రాజకీయాలను పక్కనబెట్టి పంట నష్ట పోయిన ప్రతి రైతుకు రూ10వేలు అందించడం జరిగిందన్నారు. అసమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు చెక్కులను తీసుకున్నారు. ఈరోజు నష్టపోయిన రైతు పక్షాన ఎందుకు మాట్లాడడం లేదు ఎందుకు నష్టపరిహారం ఇప్పించడం లేదు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులకు చేతగాని అసమర్థతకు నిదర్శనమని నర్సంపేట ప్రాంత రైతులకు అర్థమైందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఎలాంటి కట్టింగ్ లు లేకుండా తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, బోనస్ తక్షణమే చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏ ఎం సి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మీ వెంకట నరసయ్య, బొప్పిడి పూర్ణ ,నాగార్జున రెడ్డి , మాజీ ఎంపిటీసీ బోడ పూలు నాయక్ , బీసీ సెల్ అధ్యక్షులు కోరే సుధాకర్, బందారపు శ్రీనివాస్ గౌడ్, ఉప్పురాజు , తదితరులు పాల్గొన్నారు.





## వరల్డ్ క్లాస్ విధానాలతో తెలంగాణ జూ పార్కులు నడపాలి

### మంత్రి కొండా సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : ప్రపంచ స్థాయి విధానాలను అవలంభించి రాష్ట్రంలోని జూ పార్కులను నడపాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలోని



జూ పార్కుల్లో జంతువుల పరిరక్షణకి ప్రత్యేక చర్యలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైర సౌకర్యాలతో తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ చెప్పారు. జూలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే... సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాలులో మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ (హెచ్ఓఎఫ్ఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ లు ప్రియాంక వర్గీస్, రామలింగం, డైరక్టర్ జూ పార్క్స్ సునీల్ ఎస్. హేరామత్, పలువురు డిఎఫ్ఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, సందర్శకుల అభిరుచుల మేరకు, పర్యావరణానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, అటవీశాఖకు ఆదాయం సమకూరే విధంగా పకడ్బందీ ప్రణాళికలతో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పనిచేయాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జూ పార్కుల్లో అవలంబిస్తున్న విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని నెహ్రూ జూ పార్క్, కాకతీయ జూ పార్క్, పిల్లలమర్రి మినీ జూపార్క్, లోయర్ మానేరు డీర్ పార్క్, కిన్నెరసాని డీర్ పార్క్ జంతు సంరక్షణ చర్యలు, కేబీఆర్, మృగవని, మహవీర్ హరిణ వనస్థలి, ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సందర్శకుల సంఖ్య పెరిగినట్టు అధికారులు మంత్రికి వివరించారు. అయితే, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని చెప్పారు. అదనపు సౌకర్యాలపై దృష్టి సారించాలని, అందుకు సంబంధించిన అంశాలపై మంత్రి, శాఖ ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. కాగా, గత ఏడాది జూ పార్కుల తాలుకూ నిర్వహణ బడ్జెట్ అనుమతులను మంత్రి నుంచి అధికారులు తీసుకున్నారు.

## కరోనాపై ముందస్తు జాగ్రత్తలు

### మార్గదర్శకాలు విడుదల చేసని ఆరోగ్యశాఖ

విజయవాడ,మే22(సాక్ష్యం): కరోనా మారోమారు విజృంభిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అంటూ వైద్య ఆరోగ్యశాఖ సూచించింది. ప్రార్థన సమావేశాలు, సామాజిక సమావేశాలు పార్టీలు, ఇతర కార్యక్రమాల వంటివి వాయిదా వేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ కోరింది. రైల్వే స్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించింది. ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలని తెలిపింది. జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కావడం లేదా ముక్కుదిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించింది. ఆరోగ్యశాఖ అన్ని పరీక్ష సౌకర్యాలతో కూడిన 24 గంటలు పని చేసే ల్యాబ్‌లలో మాస్క్ లు, పీపీఈ కిట్ ట్రిబుల్ లేయర్ మాస్కులను తగిన పరిణామంలో ఉంచుకోవాలని అధికారులకు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీచేసింది.

## గత ప్రభుత్వ అప్పులతో రాష్ట్రం దివాళ

### డిఆర్సి మీటింగ్‌లో మంత్రి నారాయణ

కాకినాడ,మే22(సాక్ష్యం): జిల్లా డీఆర్సీ మీటింగ్‌లో మంత్రి నారాయణ మాట్లాడుతూ 'గత ముఖ్యమంత్రికి ఆర్థిక వ్యవస్థను ఎలా నడపాలో తెలియక రాష్ట్రాన్నిఅతలా కుతలం చేశాడు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిపోయింది. ఆ అప్పుల మనమే తీర్చాలి, తీర్చకపోతే ఊరుకోరు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా జూన్ నుంచి తల్లికి వందనం, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. ఒక మున్సిపల్ శాఖలోనే 3000 కోట్లు అప్పులు ఉన్నాయి. డ్యామా, మత్సశాఖ ఇబ్బందులు గురించి శాసనసభ్యులు చర్చించారు. దాదాపు 75 శాతం పనులు పూర్తయ్యాయి, మరో 25 శాతం పెండింగ్ ఉన్నాయి. ప్రతి నెల శాసనసభ్యులు అధికారులతో సమావేశం నిర్వహిస్తాను' అని తెలిపారు.

## పెద్దిరెడ్డికి హైకోర్టులో దక్కని ఊరట

అమరావతి,మే22(సాక్ష్యం): బుగ్గ మఠం భూముల విషయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు చెందిన అపిలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లాలని హైకోర్టు సూచించింది. కాగా, తిరుపతికి సమీపంలోని ఎంఆర్ పల్లిలో ఉన్న బుగ్గ మఠంకు చెందిన 3.88 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ఆ భూములను ఖాళీ చేయాలని పెద్దిరెడ్డికి దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చింది. అయితే, బుగ్గ మఠం భూముల విషయంలో దేవాదాయ శాఖ జోక్యం చేసుకోకుండా స్టే ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పెద్ది రెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ నిర్వహించిన హైకోర్టు.. దేవాదాయ శాఖ ఇచ్చిన నోటీసులపై అభ్యంతరాలు ఉంటే ఆ శాఖకు సంబంధించిన ట్రిబ్యునల్‌కు వెళ్లాలని సూచించింది.

## పేలుళ్ల కుట్ర కేసులో నిందితులకు పోలీస్ కస్టడీ

విజయనగరం,మే22(సాక్ష్యం): విజయనగరం పేలుళ్ల కుట్ర కేసులో నిందితులను వారం పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ విజయనగరం జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పేలుళ్ల కుట్ర కేసులో నిందితులు సిరాజ్, సమీర్‌ను అరెస్టు చేసిన పోలీసులు లోతైన విచారణకు నిందితులను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై వాదప్రతివాదనలు విన్న విజయనగరం జిల్లా ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ గురువారం తీర్పు వెలువరించారు. ప్రస్తుతం విశాఖ కేంద్ర కారాగారంలో ఉన్న నిందితులు సిరాజ్, సమీర్‌ను వారం రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు.

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది

### కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



గురువారం రాజస్థాన్ లోని బికినీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మాత్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,ఎంపీ లు డికే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే లు కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రైల్వే అధికారులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి వర్మ శ్రీనివాస్ రాజు మాట్లాతూ పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన తో అమృత్ భారత్ పథకంలో వరంగల్ స్టేషన్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడే విధంగా పెద్ద ఎత్తున అమృత్ భారత్ స్కీం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకురావడానికి భారత్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 2014 కంటే ముందు రైల్వేల నిర్మాణం చూసినట్లయితే ప్రస్తుతం 5300 కోట్లు కేటాయించి రైల్వేలను ఆధునీకరించామని అందుకు ప్రతి ఒక్కరూ అభినందించదగిన విషయమని అన్నారు. భారతదేశంలోని 1300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు ఉన్నాయని ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్లో ప్రారంభించుటకు శ్రీకారం చుట్టిందని మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ లో భాగంగా పాతిక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని, వరంగల్లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని,అత్యధిక హంగులతో రానున్న 30 సంవత్సరాల లో రైల్వేలను ఆధునికరించే విధానంలో వృద్ధులకు వికలాంగులకు టాయిలెట్స్ వెయిటింగ్ రూమ్స్ ఎస్కులేటర్స్ తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఏర్పాటు చేయుటకు అమృత్ భారత్ స్కీమ్లో ఉన్న నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లను ఆధునీకీకరించడం జరిగిందన్నారు. అందులో వరంగల్ రైల్వే స్టేషన్ ఉందన్నారు. రాష్ట్రం లోని మూడు రైల్వే స్టేషన్ లను ప్రారంభిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అయితే అభివృద్ధి చెందిందో ఆ విధంగానే వరంగల్ నగరం కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైన నగరమని అన్నారు. ప్రధానంగా ఉత్తర భారత దేశానికి, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ పాయింట్ అని, డివిజన్ గా ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ మొదటి దశలో కొంత భాగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రెండవ దశలో 76 కిలోమీటర్ల విస్తరణను 24500 కోట్లతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు త్వరగా ఆమోదించాలని చేయాలని కోరారు. మహానగారానికి రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసుకుంటున్నామని దానికి సమాంతరంగా రైల్వే లైన్ ను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. వికారాబాద్- కృష్ణా రైల్వే లైన్, కల్వకుర్తి మాచర్ల , డోర్నకల్ గద్వాల్ కొత్త రైల్వే రైల్వే లైన్లతోపాటు హైదరాబాద్ మహానగరానికి మెట్రో రైలు, ఆర్ ఆర్ ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుకొంటు. దీనికి తోడుగా ఇంకను నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 37 రైల్వే స్టేషన్లను త్వరలో పూర్తి చేసి త్వరలో అందుబాటులో తీసుకొస్తున్నందుకు ప్రధానమంత్రి మోడీ కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్ మాట్లాడుతూ... భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్ల రూపాయల వ్యయంతో తక్కువ కాలంలో కాకతీయ కళావైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన వరంగల్ రైల్వే



స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా పర్చువల్ విధానంలో ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు మాత్రమే పునరుద్ధరణ చేయడం జరిగిందని, మిగిలినవన్నీ స్టేషన్లలో అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న గుడ్ షెడ్ను విస్తరించాలని దీనితో పాటుగా కాజీపేట్ రైల్వే స్టేషన్ లో కూడా వుడ్ షీట్ ఏర్పాటు చేయాలని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో సమపాళ్లలో అభివృద్ధి జరుగుతుందన్నారు 425 కోట్ల రూపాయల వ్యయంతో చర్లపల్లి తర్మినల్ను అత్యాధునికంగా నిర్మించడం జరిగిందన్నారు. పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.... కాకతీయుల కళలు ప్రతిబింబించేలా వరంగల్ రైల్వే స్టేషన్ నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు . అమృత్ భారత్ పథకం కింద ఖాజీపేట రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, త్వరలో ప్రారంభించు కుంటామన్నారు. కాజీపేట్ రైల్వే డివిజన్, ఆర్ ఓ బి ఏర్పాటు చేయాలని, రైల్వే శాఖ ద్వారా కాజీపేట బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూ అమృత్ భారత్ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా పునరుద్ధరణ చేసిన 103 రైల్వే స్టేషన్లలోమౌలిక సదుపాయాలు ప్రణాళికవు సకల సౌకర్యాలు కల్పించి ప్రధానమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకొని దేశానికి అంకితం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద 40 రైల్వేస్టేషన్లో పునరుద్ధరణ చేసి అందులో పూర్తయిన మూడు స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో విమానాశ్రయం తరహాలో ప్రయాణికులకు అత్యాధునిక వసతులు కల్పించారని, కాకతీయ కళలు, గ్రామీణ ప్రాంతాలకు అద్దం పట్టేలా నిర్మించారన్నారు.

## ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 22 (సాక్ష్యం న్యూస్): ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్. కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, సంబధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులగా జిల్లాలో వాతావరణ మార్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్యస్థానంలోనే ఉండాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ముందస్తు ప్రణాళిక ప్రకారం మండల కేంద్రం, గ్రామ స్థాయిలో ఎలాంటి పరిస్థితలైనా ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది



సిద్ధంగా ఉండన్నారు, జిల్లాలో గత ఏడాది కంటే నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ఇప్పటికే 90శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, మిగిలిన కేంద్రాల ద్వారా వద్ల కొనుగోళ్లు చేసి రవాణా వేగంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లా స్థాయి అధికారులను ధాన్యం కొనుగోళ్లు, రవాణాపై ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేయాలని, గ్రామ, మున్సిపల్ పరిధిలలో పక్కా సమాచారం సేకరించాలని అర్హులైన వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనుల్లో భాగంగా జిల్లాలో (41) నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సెగ్రిజేషన్ షేడ్స్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలన్నారు, ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరిండెంట్ దామోదర్ రెడ్డి, ఎంపిడిఓలు, తహసిల్దార్లు, తదితరులు ఉన్నారు.



## ఎపికి కుంకీ ఏనుగుల రాక

### పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ అభినందనలు

అమరావతి,మే22(సాక్ష్యం): కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు చేశారు. 'ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సీఎం పవనన్నకు నా శుభాభినందనలు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న



ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కూడా నా కృతజ్ఞతలని లోకేశ్ పేర్కొన్నారు.


## ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా

### 150మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

అనకాపల్లి,మే22(సాక్ష్యం): ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా గుట్టును అనకాపల్లి పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి 150 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.. 30 మందిపై కేసులు నమోదు చేశారు. సైబర్, ఆన్ లైన్ మోసాలపై మంగళవారం రాత్రి జిల్లా పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈ మోసాలకు పాల్పడుతున్న ముఠాలపై జిల్లా పోలీసులు గత రెండు రోజులుగా పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో అచ్యుతాపురం శివారులోని పలు అపార్ట్‌మెంట్లపై దాడి చేసి.. ఈ మోసాలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అపార్ట్‌మెంట్లను ఈ ముఠా అద్దెకు తీసుకుని ఈ ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. హార్డ్ డిస్క్‌లు, కంప్యూటర్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన కీలక డేటాను పోలీసులు సేకరించారు. విదేశీయుల ఖాతాలను లక్ష్యంగా చేసుకుని ఈ సైబర్ మోసాలకు ఈ ముఠా పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ అపార్ట్‌మెంట్లకు నెలకు రూ. 18 లక్షలు అ÷-దదెగా చెల్లిస్తున్నట్లు పోలీసులు విచారణలో బహిర్గతమైంది. అయితే ఈ అరెస్టయిన వారంతా యువతి యువకులే కావడం గమనార్హం. స్థానిక పోలీసులతోపాటు సైబర్ పోలీసులు ఈ దాడిలో పాల్గొన్నారు.

## ఒంగోలు ట్రిపుల్ ఐటి క్యాంపస్ రద్దు అవాస్తవం.. అసత్య ప్రచారాలు నమ్మొద్దన్న మంత్రి డోలా

ఒంగోలు,మే22(సాక్ష్యం): ఒంగోలులో ట్రిపుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందన్న కొన్ని పత్రికల కథనాలు అవాస్తవమని, విద్యార్థులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలులోని ట్రిపుల్ ఐటి క్యాంపస్ రద్దు అవుతుందంటూ కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలపై ప్రకాశం జిల్లా తూర్పు



నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ట్రిబుల్ ఐటి క్యాంపస్ అధికారులతో ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించిన విషయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒంగోలులో ట్రిపుల్ ఐటి క్యాంపస్‌ను రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రావ్ అండ్ నాయుడు కాలేజీ యాజమాన్యం లీజుకు నిరాకరిస్తోందని, అందువల్ల రావ్ అండ్ నాయుడు కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులను మాత్రమే ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి క్యాంపస్‌కు మార్చడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించే సెకండ్ ఇయర్ నుంచి ÷నైల్ ఇయర్ విద్యార్థులు యథావిధిగా ఇక్కడే కొనసాగుతారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ప్రభుత్వం ట్రిపుల్ ఐటి క్యాంపస్‌కు భవనాలు నిర్మించకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. కొత్త క్యాంపస్ భవనాలు నిర్మించే వరకు ఈ సర్దుబాటు కొనసాగుతుందని తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్‌గా పరిగణించి కొనుగోలు చేయాలి

### – మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్యే దొంతి విజ్ఞప్తి



**నర్సంపేట మే22 ( సాక్ష్యం న్యూస్ ) :** అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నర్సంపేట నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని , అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి మే 22 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ మల్లన్న దేవాలయం న్యూ మిర్జాలగూడ లో గల హనుమాన్ దేవాలయం తో పాటు పలు ప్రాంతాలలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రత్యేక పూజలు, హెూమాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహెూత్సవములు తిలకించారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కంటోన్మెంట్ మే 22 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం లబ్దిదారులు 44 మందికి ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణి చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదవాళ్లందరికి అందుతాయని, ఆర్దికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 గ్యాస్ సిలిండర్, మహిళలను కోటీశ్వరులను చేసే పథకాలు ఇలా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారప్రజల ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వం పై , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని, అప్పుడే ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తి వస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియచేశారు.

### శ్రీ ఉమా చంద్ర మౌళీశ్వర స్వామి దేవాలయంలో

## ఘనంగా నిర్వహించిన శ్రీహనుమజ్జయంతి ఉత్సవాలు



**అల్వాల్ సర్కిల్ మే 22 (సాక్ష్యం న్యూస్)** టెంపుల్ అల్వాల్ లోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వాస నామ సంవత్సర వైశాఖ బహుళ దశమి గురువారం రోజున ఉదయం స్వామికి మన్య సూక్తం విధానం, అభిషేకము, అర్చన అనంతరము శ్రీ పంచముఖ భక్తాంజనేయ స్వామి కళ్యాణం ఆలయ అర్చకులు పెద్ది శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒక్కటైన దివ్యాంగ జంట



**ఖానాపురం మే22 (సాక్ష్యం న్యూస్ ) :** చూడముచ్చటగా ఉన్న ఈ జంట వివాహం అందరికంటే భిన్నమైనది. చిత్రంలో ఉన్న ఈ నవ దంపతులు ఇరువురు దివ్యాంగులు (మూగ, చెవిటి) వివరాలు ఇలా ఉన్నాయి... నర్సంపేట వాస్తవ్యులైన వీరెల్లి ప్రభాకర్ సుజాతల ఏకైక పుత్రిక తేజస్విని కి,ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన గుండేటి కట్టయ్య ఏకైక కుమారుడు గుండేటి అనిల్ బాబుకు గురువారం వివాహం జరిగింది.అమ్మాయి అబ్బాయి చూడటానికి చూడముచ్చటగా ఉన్నా తోడు దొరుకుతుందా!? అన్న అందరి ప్రశ్నలకు భగవంతుడు ఫుల్ స్టాప్ పెట్టాడు. క్రైస్తవ వివాహ పద్ధతిలో నర్సంపేట పట్టణంలోని సత్యం ఫంక్షన్ హాల్ లో ఈ జంట పరిశుద్ధవివాహం బంధుమిత్రులు, స్నేహితులు, ఆత్మీయుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. చూడముచ్చటైన ఈ జంట, మాటలు రాకున్నా , మనసులతోనే మాట్లాడుకుంటూ, ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, కలకాలం కలిసిమెలసి, పిల్లా పాపలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బంధుమిత్రులు అందరూ ఆశీర్వదించారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థికసాయం

### – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట్ మండలం కొంతాన్ పల్లి గ్రామంలో కుల్ల యాదయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజాసేవకుడు,ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల కర్ణాకర్ రెడ్డి తన సొంత నిధులనుండి 5000 రూపాయలను మృతి చెందిన కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగం దేవలింగం, జంగం భూమలింగం,కుల్ల వెంకటేష్, కుల్ల శ్యామ్ ,కుల్ల కుమార్,కుల్ల కర్ణాకర్ ,బ్యాగరి నాగరాజు, బ్యాగరీ లక్ష్మణ్, కుల్ల అనిల్ ,కుల్ల బాలకృష్ణ, కాలకంటి నర్సింలు,కుల్ల అరుణ్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## గురువారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయం

**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 22 మే** జిల్లా అధికారులచే జరిగిన రివ్యూ మీటింగ్ లో



మెదక్ మున్సిపల్ కమిషనర్ తో పాటు రామాయంపేట మున్సిపల్ కమిషనర్ ల పై మండిపడ్డారు. గత రెండు మూడు రోజులుగా వర్షాలు పడుతున్న కనీసం సానిటేషన్ పై ప్రణాళికతో ముందడుగులో ఉండకపోవడం మీ అధికార నిర్లక్షానికి నిదర్శనం అని మండిపడ్డారు.

### హనుమాన్ జయంతి


## సందర్భంగా ప్రత్యేక పూజలు



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ. కొడకంచి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

### మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు

## శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత



**సాక్ష్యం న్యూస్, శివంపేట.ద**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు ఈటల రాజేందర్ గారిని వారి నివాసములో, శ్రీ గురు పీఠం పౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ , హనుమకొండ నియోజకవర్గం వడ్డేపల్లి కార్పొరేటర్ శ్రీ దాస్యం అభినవ్ భాస్కర్, భారతీయ జనతా పార్టీ నాయకులు ఈటెల రాజేందర్ గారిని కలిసి శాలుతో సత్కరించి, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహా స్వామి గురుపరంపర దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ఠ, ఆది వృక్షాల పంచవటి, మరియు శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాశిష్టాన్ని తెలియజేసి జూన్ 5 న జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమమునకు రావలసిందిగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది. ఇటెల రాజేందర్ స్పందిస్తూ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని చెప్పారు.

## సంఘ సంస్కర్తకు ఘననివాళి అర్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి 22 మే సాక్ష్యం న్యూస్** దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆదర్శమైన జీవితాన్ని. స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సంఘసంస్కర్త ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ రాజ్ ఎం.వి. భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.వి.భాగ్యరెడ్డి వర్మ సేవలను కొనియాడారు. హైదరాబాద్ ఉన్న సంస్థానంలో 26దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి పునాదులు వేశారని గుర్తు చేశారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న దేవదాసి వ్యవస్థ, జోగిని వ్యవస్థలపై అవిశ్రాంత పోరాటం చేసి వాటి రద్దుకు నిజాం నవాబులను ఒప్పించిన ఘనత భాగ్యరెడ్డివర్మదన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ ,కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో ఒకరు మృతి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో గురువారం రోజున 11 కెవి విద్యుత్ ప్రమాదంలో ముషీరాబాద్ కు చెందిన ఎండి అసత్ దుల్లా మృతి చెందాడు. ఇంటి పైన ట్యాంక్ లో నీళు ఉన్నాయా లేవా అని చూడడానికి వెళ్లి విద్యుత్ కరెంటు వైర్లు తాకి అతను అక్కడికక్కడే చనిపోయాడు. 11 కెవి విద్యుత్తు లైను ప్రమాదకరంగా ఉందని గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజా పాలన లో గోపాల్ నగర్ గ్రామ నిరుపేద ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడు లేకపోయాడు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేకు ఎన్నో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. నేడు ప్రజా పాలన కూడా దరఖాస్తు చేసుకోగా దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు .ఈ విద్యుత్తు లైను తొలగించాలి అంటే మూడు లక్షల 22 వేల రూపాయలు డబ్బులు ఖర్చులు అవుతుందని ఇష్టమేంట్ స్టేట్మెంట్ విద్యుత్ అధికారులు ఇచ్చారు. అంత అమౌంట్ను అంత డబ్బులను ఇచ్చుకునే పరిస్థితిలో ఇక్కడి కాలనీవాసులు లేరు .అంత డబ్బు కట్టలేక కరెంటుతో భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఇట్టి ప్రమాదకరమైన విద్యుత్తు లైను ఇక్కడి నుంచి తొలగించి ,ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు.

### ఘనంగా పెద్దమ్మ తల్లి 12వ వార్షికోత్సవము

## హాజరైన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్





**ంజనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లా కేంద్రంలో సంజయ్ నగర్ పెద్దమ్మ తల్లి 12వ వార్షికోత్సవ%శీ% ఘన%శీ%గా నిర్వహించడం జరిగినది, ముదిరాజ్ సంగం గురువారం రోజున నిర్వహించిన ఉత్సవానికి తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చెర్మన్ డా. బండా ప్రకాష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరు అయి మొక్కలు చెల్లించినారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ చెర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ తో పాటు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాఅధ్యక్షులు పల్లెబోయిన అశోక్, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు నీల రాజు లను ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు పిట్టల కుమార్, నీల యాదగిరి, కాతాల అజయ్, ముప్పిడి మల్లేశం,దండు ఉపేందర్, పిట్టల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాలలో వెలుగులు నింపే దిశగా మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి వేగం పెంచాలి

- సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల అభివృద్ధి ప్రగతిపై సమీక్షించిన
- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 22 మే** పేదల జీవితాలలో వెలుగులు నింపే దిశగా మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాల ముమ్మర ప్రగతి సాధించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అధికారులకు సూచించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తో కలిసి వివిధ శాఖల అధికారులతో శాసనసభ్యులు సమీక్షించారు. విద్యా వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, ఉ ద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వివిధ సంక్షేమ శాఖల వారి అభివృద్ధి సంక్షేమ పథకాలపై అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించి పేదలకు సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తున్నామని అధికారులు శాఖల వారీగా ప్రజలకు



అందించే కార్యక్రమాలను లక్ష్యాలను పూర్తి చేసి ప్రారంభించే దిశగా చూడాలన్నారు. సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. మెదక్, రామయంపేట్ మున్సిపల్ కమిషనర్స్ మున్సిపాలిటీలలో పరిసరాల పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్య ధోరణిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్స్ తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఉపేక్షించేది లేదన్నారు. . మరలా ఒకసారి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షిస్తామని అప్పటివరకు అభివృద్ధి సంక్షేమలో ముమ్మర ప్రగతి కనపడాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షల ద్వారా అధికారులకు సూచనలు సలహాలు అందిస్తున్నామని శాసనసభ్యులు సమావేశంలో చర్చించిన అంశాలను క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలను నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న పంటలనే పండించాలి

ఏ పంటలు వేయాలో రైతులకు సూచించాలి

కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో సిఎం చంద్రబాబు

అమరావతి,మే22(సాక్ష్యం): ఏ పొలాలో ఏ పంటలు సాగు చేయాలో రైతులకు ముందే చెప్పాలని అధికారులకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ఈ విషయంలో వారిని చైతన్యం చేయాలన్నారు. పంటలు, గిట్టుబాటు ధరలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బర్లీ పొగాకు మెట్రిక్ టన్నుకు రూ.12,000, కోకో కేజీకి రూ. 500 ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పొగాకు, కోకో పంటలను కంపెనీలే కొనుగోళ్లు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మద్దతు ధర కన్నా తగ్గితే రైతులను నేరుగా ఆదుకోవాలన్నారు. రైతులు నష్టపోకుండా ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు రకానికి క్రాప్ హాలీడే ప్రకటిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఫ్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి చేస్తానని సీఎం తెలిపారు. తితిదే ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు అనుగుణంగా తిరుమలకు మామిడి పళ్ల ఎగుమతులను ఇవ్వాలని సూచించారు. వరిసాగు, ఆయా పంటల సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ అధికారులు దృష్టి పెట్టాలని నారా చంద్రబాబు నాయుడు సూచించారు. పంటలు, గిట్టుబాటు ధరలపై కేబినెట్ సబ్ కమిటీతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లు ఎలా ఉన్నాయో... ఏ పంటలు సాగుచేయాలో రైతులకు ముందే చెప్పాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగయ్యేలా చూసి... రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గింపునకు కృషి, మిడ్ డే మీల్స్, టీటీడీ ప్రసాదంగా మ్యాంగో జ్యూస్ ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమావేశం అనంతరం సిఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. రైతాంగ సమస్యలపై కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

## చంద్రబాబు ప్రలోభాలకు లొంగిన విజయసాయి

ఆయన ఇచ్చే ప్రకటనలకు విలువ ఉంటుందా

లిక్కర్ వ్యవహారంలో చంద్రబాబు నిలువుదోపిడీ

ఘాటు విమర్శలు చేసిన వైఎస్ జగన్

అమరావతి,మే22(సాక్ష్యం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాజాగా విజయసాయిరెడ్డిపై, అలాగే రాష్ట్రంలోని లిక్కర్ స్కాంలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతోపాటు నిన్నమొన్నటి వరకు ఉన్న విజయసాయిరెడ్డిపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబు ప్రలోభాలకు విజయసాయిరెడ్డి లొంగిపోయారని అయన అన్నారు. ఇంకా మూడేళ్లకు పైగా రాజ్యసభ పదవీ కాలం ఉన్నా.. విజయసాయిరెడ్డి కేవలం కూటమికి ప్రయోజనం కలిగించేందుకే రాజీనామా చేశారని జగన్ ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇచ్చే ప్రకటనలకు ఏమి విలువ ఉంటుంది? అంటూ జగన్ విమర్శించారు.

ప్రైవేట్ మాఫియా, డిస్టిలరీ ఆర్డర్లు, లిక్కర్ అమ్మకాలపై చంద్రబాబు హయాంలో జరిగిన అక్రమాలను తెలిపారు. జగన్ మాట్లాడుతూ.. ఏ లిక్కర్ కంపెనీ డిస్టలరీ మేలు చేయాలో ప్రైవేట్ షాపుల పేరుతో వీళ్ళ ప్రైవేట్ సైన్యం ఇండెంట్ ప్లేస్ చేస్తారన్నారు. మా హయాంలో ఎప్పుడైనా ఇలా చూసారా? గత ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేశామా? అని ప్రశ్నించారు. అలాగే, ఎంపిక చేసిన డిస్టిలరీలకు ఇండెంట్ పెట్టి లంచాలు తీసుకుంటేనే పారదర్శకత కాదని చెప్పారు. తాము మాత్రం క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా పారదర్శకంగా మద్యం అమ్మినట్లు గుర్తు చేశారు. జగన్ వెల్లడించిన విషయాల్లో, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (అఅఎ) తాము అమలు చేస్తున్న మద్యం విధానంపై పూర్తి స్థాయిలో సుదీర్ఘ విచారణ జరిపి, ప్రభుత్వ విధానం సహేతుకమని తీర్పు ఇచ్చిందని తెలిపారు. 'జడ్జిమెంట్ కాపీ కూడా మా వద్ద ఉందని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా.. అలాగే వాసుదేవరెడ్డిని బెదిరించి వాంగ్మూలం తీసుకున్నారు. ఆయన వాంగ్మూలం ఇచ్చాకే సెంట్రల్ సర్వీస్‌కు పంపించారు. మిథున్ రెడ్డికి లిక్కర్ కేసుతో ఏమి సంబంధం? ఆయన తండ్రి ఎక్సైజ్ శాఖ మంత్రి కూడా కాదని జగన్ వివరణ ఇచ్చారు. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పల అరెస్టులు రాజకీయ కక్షసాధింపు కోణంలో జరిగాయని అన్నారు. అలాగే పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్, సంజయ్ వంటి ఐపీఎస్ అధికారులను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారు. 199 మంది పోలీసులకు పోస్టింగులు ఇవ్వకుండా వేధిస్తున్నారు అంటూ ప్రభుత్వయంత్రాంగం మీద మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో లిక్కర్ షాపులకు లాటరీ పేరుతో రిగ్గింగ్ జరిగిందని జగన్ ఆరోపించారు. ఇక ప్రస్తుతం కొత్త బ్రాండ్లు తీసుకువచ్చారు. ఊరు పేరు లేని బ్రాండ్లు.. చీపెస్ట్ చిప్ లిక్కర్ పక్క రాష్ట్రాల్లో కంటే పదిరూపాయలు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని.. గ్రామాల్లో ఎంఆర్పీ రేట్లకు మద్యం దొరకడం లేదని జగన్ మండిపడ్డారు. అలాగే, మద్యం వ్యాపారంలో తాము ఏ విధంగా పారదర్శకత పాటించామో వెల్లడించేందుకు సంబంధిత అన్ని డాక్యుమెంట్లు పబ్లిక్ డొమెయిన్‌లో పెడుతున్నాం అని తెలిపారు.

## ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

ఆధునీకరణ మనలను మంచి వైపు నడిపించాలి

బయోడైవర్సిటీ పుస్తకావిష్కరణలో పవన్ కళ్యాణ్

విజయవాడ,మే22(సాక్ష్యం): ప్రకృతిని సంరక్షించడం, కాపాడుకోవడం అందరి బాధ్యత అని డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అందరికీ ప్రకృతి నుంచీ తీసుకోవడమే కానీ ప్రకృతికి ఇవ్వడం అలవాటు లేకుండా పోయిందన్నారు. కానీ ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటామని అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2025 వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పుణ్యక్షేత్రం బయోడైవర్సిటీ పుస్తకాన్ని డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్, పుస్తక రచయిత డా. ఓ అ నాయక్. ఆవిష్కరించారు. అనంతరం డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తన 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి, అక్కడ సహజంగా పెరిగే మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. మన ఇంట్లో మనం ఏం చేయగలం అనేది ఆలోచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం పెడితే ఎంత బలంగా పని చేస్తుందో చూడాలన్నారు. ఒక చిన్న మొక్కను నాటడం గొప్ప పని అయితే వనజీవి రామయ్య తన జీవితంతో ఏకంగా లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. సహజంగా ఏర్పడిన మడ అడవులు సముద్రం దగ్గర ఉంటూ మనలని రక్షిస్తాయన్నారు.అయితే, ఇటీవల మడ అడవులను కూడా నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తాను చిన్నపుడు స్కూలులో చూసిన చెట్టును కొట్టేసిన ఘటన తనకు మొక్కలు పెంచే ఆలోచన తెచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. చదువుకున్న మన విజ్ఞానం అహంకారాన్ని ఇచ్చిందని, ప్రకృతి పట్ల నిర్లక్ష్యం పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవ వైవిధ్యం పెంచడం మనందరి బాధ్యత అని.. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో మనం నిందించలేమని పేర్కొన్నారు. మన అవసరాలకు ముందుగానే పది చెట్లు నాటి ఉంచాలన్నారు.మన పూర్వీకులు చెట్లను, నదులను పూజించేవాళ్ళని గుర్తుచేశారు. సనాతనధర్మం ఒక మతోన్మాదం కాదని అన్నారు. జంతుజాలం మన అన్నదమ్ములని, మనం మన రూట్స్ తెలుసుకోవాలని ప్రవర్తించాలని అన్నారు. చిన్న మార్పు చాలా పెద్ద మార్పులకు దారి తీస్తుందని, ప్రకృతిపై మనిషి చేసే యుద్ధం ఎలా ఉందో తెలుసన్నారు. తూర్పు కనుమలలో శేషాచలం, నల్లమల, పాపికొండలు మనకు ఇంకా ఉన్నాయని, అయితే, నియంత్రణ లేకుండా అడవులను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్క్ ని ఏర్పాటు చేస్తామన్నారు. పర్యావరణ విద్యా కేంద్రాలుగా బయోడైవర్సిటీ పార్క్ ఉంటుందని తెలిపారు. ప్రతీ గ్రామంలోనూ ఒక ప్లవనం ఉండాలని, వందల ఎకరాలు ఇచ్చేస్తున్నాం కానీ బయోడైవర్సిటీకి కేటాయించడం లేదని వ్యాఖ్యానించారు. మంగళగిరి చూస్తే చాలా బాగుంటుందని, నర్సరీలు పెంచేటప్పుడు అటవీశాఖ మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. కడియం నర్సరీలు కోనాకార్పస్ అమ్మకాలు ఆపడం గురించి ఆలోచించాలన్నారు. పక్షులు కూడా ఉండలేని మొక్కలను ఎలా అమ్ముతారని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

# జూన్‌లో స్మార్ట్ రేషన్ కార్డులు

దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో పరిష్కరిస్తాం

మార్పులు, చేర్పులకు దరఖాస్తు చేసుకునే అవకాశం

ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి నాదెండ్ల వెల్లడి

విజయవాడ,మే22(సాక్ష్యం): రేషన్‌కార్డు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో దాన్ని పరిష్కరిస్తామని తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 7 నుంచి రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేపట్టామని.. ఇ-కెవైసీ తప్పనిసరి అని కేంద్రం స్పష్టం చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి కార్డును ఇకెవైసి చేశామని.. దేశంలో 95 శాతం ఈకైవైసీ పూర్తి చేసుకున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 4,24,59,028 మందికి ఈకైవైసీ పూర్తి అయ్యిందని.. 22,59,498 మంది కి మాత్రమే ఈకేవైసీ పూర్తికాలేదని తెలిపారు. సర్వర్ ఆపేసిన తర్వాత అనేక మంది అప్లికేషన్లు ఇస్తున్నారని.. ఇప్పటి వరకు ఐదు లక్షలఅప్లికేషన్లు మాత్రమే తమకు వచ్చినట్లు చెప్పారు. అరవై వేల మంది కొత్త రైస్ కార్డులు కావాలని దరఖాస్తు చేశారని.. కుటుంబ విభజన కోసం 44వేల మంది దరఖాస్తు చేశారని చెప్పారు. ఛేంజ్ ఆఫ్ అడ్రెస్ కోసం 12,500 మంది దరఖాస్తులు పెట్టున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయానికి రైస్ కార్డుల డేటాను అనుసంధానం చేశామని వెల్లడించారు. సాంకేతిక పరమైన లోపాలతో వల్ల ఇబ్బంది కలిగినందుకు ప్రజలను క్షమాపణ కోరారు. ప్రజలకు వెసులుబాటు



కల్పించేలా చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ పెట్టి మరీ అధికారులను ఆదేశించినట్లు వివరించారు. ఇది నిరంతరంగా జరిగే పక్రియ.. ప్రజలు తొందరపడకండన్నారు. కార్డుదారుల సమాచారం డేటా బేస్ లో పెట్టి.. ప్రజలకు స్మార్ట్ రైస్ కార్డులు అందిస్తామని చెప్పారు. రేషన్ తీసుకున్నప్పుడే మీకు అప్ గ్రేడ్ అయిపోతుందని.. ప్రజలు ఎక్కడకీ వెళ్లకూడదని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మ్యారెజ్ సర్టిఫికేట్ అవసరం లేదని.. పెళ్లి సంబంధించి ఫొటో కూడా అక్కర్లేదని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది.. వాటితో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాలలో ఈ కారణాలతో దరఖాస్తులు వెనక్కి ఇస్తున్నట్లు తెలిసింది.. ఇక అలా చేయకండని చెప్పారు. కార్డులో కొత్తగా పేర్లు ఎక్కించాలన్నా కూడా పరిశీలించి వెంటనే ఎక్కించండని.. ఒక పేరు తొలగించాలంటే.. తప్పకుండా డాక్యుమెంట్ ప్రూఫ్ ఉండాలన్నారు. డిలీషన్ అనేది.. డెత్ కేసులకు మాత్రమే ప్రస్తుతం పరిమితం చేస్తున్నామని.. ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఉంటే.. వారికి కూడా డిలీషన్ ఆప్షన్ ఇస్తున్నామని చెప్పారు. మహిళలు, స్త్రీలుతో పాటు, ట్రాన్స్ జండర్స్ కు కూడా అవకాశం కల్పించామని.. కుటుంబ సభ్యుల్లో హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ మార్పులు కూడా చేస్తున్నామన్నారు. 'క్షేత్రస్థాయిలో మాకు వస్తున్న ఫీడ్ బ్యాక్ ను బట్టి ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బంది లేకుండా మార్పులు చేస్తున్నాం. రైస్ కార్డు సరెండర్ చేయాలనుకుంటే.. కుటుంబం మొత్తం కలిపి చేయవచ్చు. కొంతమంది ఆకార్డులో వ్యక్తులను మాత్రమే తొలగించాలని చూస్తున్నారు.. అది ఇప్పుడే సాధ్యం కాదు. వారంరోజుల్లో దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటాం. సర్వర్ సమస్యలతో చాలాసార్లు ఇబ్బందులు పడుతున్నారు. త్వరలోనే దీనిని సరి చేసి.. మెరుగైన సేవలు అందిస్తున్నాం. ఈకెవైసీ, ఆధార్ సీడింగ్ లో మార్పులు, రైస్ కార్డు సరెండర్ చేసుకునే అవకాశాలు వాట్సప్ ద్వారా చేసుకునేలా ఎనెబుల్ చేశాం. కొత్త రైస్ కార్డులు జారీలో ఎక్కడా ఎటువంటి జాప్యం లేదు.. దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోపే కొత్త కార్డులు అందరికీ ఇస్తున్నాం.' అని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరమంటూ జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లికార్డు, పెళ్లి ఫొటో అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయొద్దని చెప్పారు. రేషన్‌కార్డుకు ఎవరు దరఖాస్తు చేసినా స్వీకరించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి మనోహర్ సూచించారు. 4.24 కోట్ల మందికి జూన్‌లో ఉచితంగా రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు.

దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద ఉందని.. అందులో ఎక్కడా లోపం లేదన్నారు. ప్రభుత్వం సామాన్యుడికి అందుబాటులో ఉంటూ సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకెళ్తోందని చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రైస్‌కార్డు ఇస్తామని తెలిపారు. దీనికోసం క్షేత్రస్థాయిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. వయసుతో సంబంధం లేకుండా కుటుంబసభ్యులు ఎవరైనా రేషన్‌కార్డులో యాడ్ చేసుకోవచ్చని తెలిపారు. తొలగింపునకు మాత్రం మరణించిన వారి పేర్లనే ప్రస్తుతానికి పరిగణనలోకి తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. కార్డులో 'హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ' మార్చేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. నమోదైన తప్పుడు వివరాలను సరిచేసేందుకు జాయింట్ కలెక్టర్ వరకు వెళ్లకుండా తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పించామని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# స్కామ్‌లకు పరాకాష్టగా అమరావతి

**సొంత ఆస్తులను పెంచుకునేలా అప్పులు**

**గతంలో టెండర్ల పనులకూ..నేటికి పొంతన ఏదీ**

**నాడు ఖరారైన టెండర్ల విలువ రూ.41, 107 కోట్లు మాత్రమే**

**అప్పటికే 6వేల కోట్ల పనులు పూర్తి చేశారు**

**ఇంతగా పెంచడం..ఏమైనా బంగారంతో కడుతున్నారా**

**మీడియా సమావేశంలో వైఎస్ జగన్ విమర్శలు**

అమరావతి,మే22(సాక్ష్యం): రాజధాని అమరావతి స్కాంలకు పరాకాష్టగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అమరావతి పనుల కోసం 2018 లోనూ టెండర్లు పిలిచారు. నాడు ఖరారైన టెండర్ల విలువ రూ.41, 107 కోట్లు. దాదాపు 6 వేల కోట్లు పనులు చేశారు. మిగిలిన రూ. 35 వేల కోట్లతో పనులు చేయాల్సి ఉంది. కానీ, అప్పుడు ఖరారైన టెండర్లను ఇప్పుడు రద్దు చేశారు. మిగిలిన ఆ పనుల అంచనాలు అమాంతం పెంచేశారు. ఇప్పటికే కట్టిన అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు కాకుండా మళ్లీ కడతారట. అంటే అన్నీ గంగపాలు చేసినట్లే!. అమరాతి కోసం



చంద్రబాబు అప్పల మీద అప్పులు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమాలకు అడ్డు కాకూడదని.. మా హయంలో తెచ్చిన జ్యూడీషియల్ ప్రివ్యూ తీసేశారు. రివర్స్ టెండరింగ్‌నూ రద్దు చేశారు. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు లేవు. కానీ, స్కాంల కోసమే మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తెచ్చారు. అడ్వాన్స్‌ల పేరిట 10 శాతం ఇచ్చి 8 శాతం తీసుకుంటున్నారు. 2018 ఐకానిక్ టవర్‌ల పేరిట టెండర్లకు పిలిచారు. మిగిలిన పనులను ఇప్పుడు నిర్మాణ వ్యయం 4,468 కోట్లు. 2018తో పోలిస్తే దాదాపు రూ.2,417 కోట్లు (105 శాతం) పైగా పెంచారు. చదరపు అడుగుకు రూ.8, 931. అంటే ఏమైనా బంగారంతో కడుతున్నారా? అని జగన్ ప్రశ్నించారు. అయ్యా చంద్రబాబూ.. సొంత లాభాలు, బినామీ ఆస్తులను పెంచుకునే పని పక్కన పెడితే.. ఇంతేసి అప్పులు చేయాల్సి ఉండదు కదా' అని వైఎస్ జగన్ సూచించారు. అభివృద్ధి మంత్రం తన చేతిలో ఉందని ఎన్నికల ముందు చంద్రబాబు చేసిన హామీలను గుర్తు చేసారు. మరింత సంక్షేమం చేస్తామని చెప్పారు. కానీ, 12 నెలలు పూర్తయ్యినా ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కాలేదు అన్నారు. ఇక రాష్ట్ర వృద్ధి రేటు కేవలం 3.08 శాతమేనని, మరోవైపు, దేశ స్థాయిలో గ్రాస్ టాక్స్ రెవెన్యూ వృద్ధి రేటు 13.76 శాతం ఉందని అన్నారు.


ఏపీ ఆదాయం మాత్రం చంద్రబాబు, ఆయన మంత్రుల జేబుల్లోకి వెళ్తోంది అని జగన్ అన్నారు. ఈ ఏడాది మాత్రమే రూ.81,597 కోట్ల అప్పులు చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,32,671 కోట్ల అప్పులు తీసుకుంది. ఇందులో సగం అప్పులు ఒక్క ఏడాదిలోనే చేసి పెట్టారు. రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టడమంటే ఇదే కావచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే యాక్సిస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో రూ.11 వేల కోట్ల స్కాం జరిగిందని అన్నారు. మేము 2021లో సెకి సంస్థతో 2.49 రూపాయల ధరకు ఒప్పందం చేసాం. కానీ ఇప్పుడు అదే ఒప్పందాన్ని 2.11 రూపాయల ధరకు కుదిర్చారు. 25 ఏళ్ల కాలంలో ప్రజాధనంగా రూ.11 వేల కోట్లు ఆ సంస్థకు మళ్లిస్తున్నారన్నారు. ఒప్పందంపై తప్పు ఎక్కడుందో చూపిస్తే మాకే చెప్పండి. రామేశ్వర్ ప్రసాద్ గుప్తా అనే వ్యక్తి 2023లో సంస్థకు చైర్మన్ అయ్యారు. కానీ మీడియా వాళ్లు అసత్య ఆరోపణలు చేస్తూ మాపై దూషణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలు నిరూపణలతో చెబుతున్నాం. కానీ ఎల్లో మీడియా అబద్ధాలతో మోసం చేస్తోంది. లోకేష్ స్నేహితుడికి 99 పైసలకు భూములు కట్టబెట్టారు. ఈ వ్యవహారాలు చూస్తుంటే ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ఉన్నట్టు తెలుస్తోందని జగన్ తెలిపారు.అమరావతి ఓ సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ఆకాశాన్ని అంటేలా అప్పులు చేస్తున్నారు. 'అయ్యా చంద్రబాబూ.. సొంత లాభాలు, బినామీ ఆస్తులను పెంచుకునే పని పక్కన పెడితే.. ఇంతేసి అప్పులు చేయాల్సి ఉండదు కదా' వైఎస్ జగన్ సూచించారు.రాష్ట్రంలో జరుగుతున్న పాలనా పరిస్థితులు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగన్ కౌంటర్లు హాట్ టాపిక్ గా మారాయి.

# జూన్‌లో తల్లికి వందనం అమలు

మినీ మహానాడులో మంత్రి ప్రకటన

నెల్లూరు,మే22(సాక్ష్యం): ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను కూటమిప్రభుత్వం ఒక్కటిగా అమలు చేస్తోంది. ఈ క్రమంలో 'తల్లికి వందనం', 'మహిళలకు ఉచిత బస్సు' పథకాలకు డేట్స్ ఫిక్స్ చేశారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా జూన్ నుంచి తల్లికి వందనం, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం అని మంత్రి నారాయణ చెప్పారు. మరోవైపు పాఠశాలలు మొదలుపెట్టే రోజున తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందిస్తామని ఆత్మకూరులో జరిగిన మినీ మహానాడు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం రాష్ట్రంలో విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేస్తుంది. ఈ క్రమంలో 'తల్లికి వందనం' పథకంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. పాఠశాలలు మొదలుపెట్టే రోజున 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తామని ప్రకటించారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. ఆత్మకూరులో గురువారం మినీ మహానాడు నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిది తీర్మానాలను మంత్రి ఆనం ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ



వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు. టీడీపీ కార్యకర్తలకు అండగా ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి నారా లోకేశ్ పాదయాత్ర కొనసాగిందని చెప్పారు. ఆత్మకూరులో సీఎం చంద్రబాబు రెండుసార్లు పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమశిల డ్యాం మరమ్మతులకు రూ.175 కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుదేనని గుర్తుచేశారు. డ్యాం మెయింటెనెన్స్‌కి గ్రీసు కూడా ఇవ్వని స్థితిలో గత వైసీపీ పాలన సాగిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధ్వజమెత్తారు. ఆత్మకూరులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని వందపడకల నుంచి 150 పడకలకు పెంచామని చెప్పుకొచ్చారు. సోమశిలలో 30 పడకల ఆస్పత్రిని సీఎం చంద్రబాబు మంజూరు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు కాబోతున్నాయని స్పష్టం చేశారు. గతంలో పదివేల సభ్యత్వాలు కూడా లేని పరిస్థితుల నుంచి ఈరోజు లక్ష 50 వేల సభ్యత్వాలు చేసి రాష్ట్రంలో మూడో స్థానంలో నెల్లూరు జిల్లా నిలిచిందని అన్నారు. శాశ్వత సభ్యత్వాల్లో రాష్ట్రంలో రెండోస్థానంలో ఆత్మకూరు నియోజకవర్గం నిలిచిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలే పార్టీకి బలమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అనుభవం ఉన్న నేత అని కొనియాడారు. ఆత్మకూరులో రూ.450కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. సోమశిల ప్రాజెక్ట్, రోడ్లు, కాలువలు వంటి చాలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆత్మకూరుకు మరిన్ని నిధులు తీసుకురావడానికి తనవంతుగా కృషి చేస్తానని... అభివృద్ధి ఇలాగే కొనసాగాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం

**వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే లక్ష్యం**

**రావివలస గ్రామస్థులతో వీడియో కాన్ఫరెన్స్**

**గ్రామీణాభివృద్ధి శాఖ మాటమంతి ప్రత్యేక కార్యక్రమం**

**ఎక్స్ వేదికగా వివరించిన డిప్యూటి సిఎం పవన్**

అమరావతి,మే22(సాక్ష్యం): గ్రామాలు అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాక్షించారు. మాటమంతి, భాగస్వామ్య గ్రామీణాభివృద్ధిలో ఒక నూతన యుగమని తెలిపారు. సాంకేతికత ప్రపంచాన్ని ఒక ప్రపంచ గ్రామంగా ఏకం చేసిందని, ఇక్కడ క్షణాల్లో మైళ్ల దూరం చేరుకోవచ్చని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో పౌరులను ప్రత్యక్షంగా పాల్గొనేలా చేయడం, వారి సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకునేలా ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాటమంతి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ ఓ ట్వీట్ చేశారు. చొరవలో భాగంగా గురువారం తెల్లవారుజామున, శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని రావివలస గ్రామ నివాసితులను టెక్కలిలోని స్థానిక థియేటర్‌కు తీసుకువచ్చారని పవన్ కళ్యాణ్ చెప్పారు. తన క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, వారి ఆందోళనలు, సూచనలు, అభివృద్ధి అవసరాలను వినడానికి వారితో వ్యక్తిగతంగా సంభాషించే అవకాశం తనకు లభించిందని అన్నారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను హాజరైన అధికారులతో సమన్వయంతో పరిష్కరించారని చెప్పుకొచ్చారు. ఎక్కువ సమయం అవసరమయ్యే విషయాల కోసం, సమయపాలనతో సంబంధిత విభాగాలను చేపట్టాలని అభ్యర్థించారు. రావివలస ప్రజలు తమ ఆందోళనలు, ఆశలను వ్యక్తపరచడానికి ముందుకు వచ్చిన ఉత్సాహం తనను చాలా కదిలించిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ఊరు కేవలం మాట్లాడలేదు, వారి గ్రామ భవిష్యత్తును తమ చేతుల్లోకి తీసుకున్నారు, ఇది నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ చొరవ కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఊహించిన గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025 దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముందడుగు అని ఉద్ఘాటించారు. మంత్రి అచ్చెన్నాయుడు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల అధికారులు రావివలస గ్రామ ప్రజలకు మద్దతుగా నిలిచారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు



# ఆ పాత్ర కోసం కత్తిసాము నేర్చుకున్నా

**సినిమాల్లో సమకాలిన పాత్రలు చేయడం ఒకెత్తయితే.. చారిత్రక పాత్రల్లో నటించడం మరో సవాలు! ఈ క్రమంలో అప్పటి రాజులు, రాణుల్లా వేషభాషలు మార్చుకోవాలి.. ఆహార్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.. అంతకుమించి వాళ్లలా యుద్ధవిద్యలూ నేర్చుకోవాలి. 'ఛావా' సినిమా కోసం ఇవన్నీ చేశానంటోంది పాన్ ఇండియా నటి రష్మిక.**

సినిమాల్లో సమకాలీన పాత్రలు చేయడం ఒకెత్తయితే.. చారిత్రక పాత్రల్లో నటించడం మరో సవాలు! ఈ క్రమంలో అప్పటి రాజులు, రాణుల్లా వేషభాషలు మార్చుకోవాలి.. ఆహార్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.. అంతకుమించి వాళ్లలా యుద్ధవిద్యలూ నేర్చుకోవాలి. 'ఛావా' సినిమా కోసం ఇవన్నీ చేశానంటోంది పాన్ ఇండియా నటి రష్మిక. మరాఠా రాజు ఛత్రపతి సంభాజీ మహరాజ్ జీవితకథ నేపథ్యంలో రూపొందిందీ చిత్రం. ఇందులో ఆయన భార్యగా, మహారాణి యేసుబాయిగా నటించింది రష్మిక. మొఘల్ చక్రవర్తి ఔరం గజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ రాజ్యాన్ని కాపాడుకోవడానికి అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిందీ మరాఠా క్వీన్. ఇంతటి మహా యోధురాలి పాత్రలో నటించే అవకాశం రావడం తన అదృష్టమంటోందీ అందాల తార. ఈ క్రమంలో ఈ సినిమా అవకాశం తనకెలా వచ్చింది? చిత్రీకరణ సమయంలో తనకెదురైన పలు అనుభవాల్ని ఇటీవలే ఓ సందర్భంలో పంచుకుంది రష్మిక.

**ఎవరీ యేసుబాయి?**

మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన ఛత్రపతి శివాజీ పెద్ద కొడుకే సంభాజీ మహారాజు. ఆయన జీవితకథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమే 'ఛావా'. ఇందులో సంభాజీగా బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించగా, ఆయన భార్య-మహారాణి యేసుబాయిగా రష్మిక కనిపించింది. సంభాజీ భార్యగా, మరాఠా మహారాణిగానే కాదు.. వ్యక్తిగతంగా పోరాటయోధురాలు యేసుబాయి. 1689లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి యుద్ధరంగంలోకి సైతం దిగుతుందామె. ఈ యుద్ధంలో సంభాజీని ఔరంగజేబు చంపేశాక.. ధీరగా కదన రంగంలోకి దూకుతుంది యేసుబాయి. అతడి చేతిలో ఓడిపోయి 27 ఏళ్ల పాటు జైల్లో బందీగా ఉన్నప్పటికీ.. తన ధైర్యసాహసాల్ని ఏమాత్రం చెక్కుచెదరనివ్వదు. ఆపై 1719, జులై 4న జైలు నుంచి విడుదలై సతారాకు చేరుకుంటుంది. అందుకే ఈ రోజును ధైర్యసాహసాలకు ప్రతీకగా ఇప్పటికీ జరుపుకొంటున్నారు మరాఠీ ప్రజలు. ఇక 1730లో 'వారణాసి ఒప్పందం' సమయంలో యేసుబాయి ప్రదర్శించిన చురుకైన దౌత్యం, మరాఠా సామ్రాజ్య ఐక్యతను కాపాడడానికి ఆమె చేసిన కృషి.. మరాఠా చరిత్రలో ఆమెను ఒక శక్తిమంతమైన మహిళగా నిలబెట్టాయని చెప్పొచ్చు.

**కత్తిసాము నేర్చుకున్నా!**

రాణులంటే రాజమహల్‌కే పరిమితం కారు.. సమయం వచ్చినప్పుడు తమలోని యుద్ధవిద్యల్ని ప్రదర్శించి ధీర వనితలుగా పేరు తెచ్చుకున్న వారు ఎంతోమంది ఉన్నారు. యేసుబాయి ఇదే కోవకు చెందుతారు. అందుకే తన పాత్రలో ఒదిగిపోవడానికి కత్తిసాము నేర్చుకున్నానంటోంది రష్మిక.'యేసుబాయి పాత్ర కోసం సిద్ధమయ్యే క్రమంలో ఆమె ఆహార్యమేంటి? ఎలా ఉండేవారు? ఏం చేస్తుండేవారు? వంటి విషయాలన్నీ దర్శకుడు లక్ష్మణ్ నాకు కొన్ని బొమ్మల ద్వారా వివరించారు. వీటికి తోడు చరిత్ర పుస్తకాలు తిరగేసి మరికొన్ని విషయాలు తెలుసుకున్నా. నిజానికి ఇదో సవాలుతో కూడుకున్న పాత్ర. ఎందుకంటే యేసుబాయి కేవలం మహారాణి మాత్రమే కాదు.. యోధురాలు కూడా! అందుకే ఆమెలా యుద్ధ కౌశలాన్ని పెంచుకునేందుకు కత్తిసాము నేర్చుకున్నా. బాడీ లాంగ్వేజ్‌ను అలవాటు చేసుకున్నా. అంతేకాదు.. నాటి మరాఠీ మహారాణులు మాట్లాడే యాస మిస్సవకూడదని ఆరు నెలల పాటు, రోజుకు మూడు గంటల చొప్పున ప్రత్యేకంగా తరగతులు కూడా తీసుకున్నా. తెరపై నా పాత్ర నిడివి తక్కువే అయినా.. ప్రభావవంతమైన సన్నివేశాలుండడంతో ఆయా నైపుణ్యాలు పెంచుకునేందుకు శ్రమ పడాల్సి వచ్చింది. ప్రస్తుతం సినిమాకు వస్తోన్న స్పందన చూస్తుంటే మా కష్టానికి ప్రతిఫలం దక్కినట్లనిపిస్తోంది.. ఇక విక్కీ లాంటి అద్భుతమైన, మంచి మనసున్న నటుడితో తెర పంచుకోవడం మరో అనుభూతి!' అంటోందీ అందాల భామ.

# నిద్ర పట్టకే... 'ద స్లీప్'

సమస్యలు కొందరిని ఆలోచనల్లో పడేస్తాయి. ఆవిష్కరణలకి ఊపిరి పోస్తూ వ్యాపారంలోకీ వచ్చేలా చేస్తాయి. సరిగ్గా ఈ కోవకే చెందుతారు 'ద స్లీప్ కంపెనీ' వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రియాంకా సాలోట్. కోటి రూపాయల జీతాన్ని కాదని పరుపులూ దిండ్ల తయారీతో వందల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. సమస్యలు కొందరిని ఆలోచనల్లో పడేస్తాయి. ఆవిష్కరణలకి ఊపిరి పోస్తూ వ్యాపారంలోకీ వచ్చేలా చేస్తాయి. సరిగ్గా ఈ కోవకే చెందుతారు 'ద స్లీప్ కంపెనీ' వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రియాంకా సాలోట్. కోటి రూపాయల జీతాన్ని కాదని పరుపులూ దిండ్ల తయారీతో వందల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. కంఫర్ట్ టెక్ లీడర్‌గానూ ఎదిగిన ఆమె ప్రస్థానంలోకి వెళితే...

ఆ రోజుల్ని తలుచుకుంటే ఇప్పటికీ భయమే. మొదటి బేబీ పుట్టాక అస్సలు నిద్రపట్టేది కాదు. ఆరునెలలకి తిరిగి ఆఫీసుకి వెళ్లా. ఇటు నిద్రలేక అటు ఉద్యోగంపై శ్రద్ధ పెట్టలేక ఇబ్బందిపడ్డా. ఆ నిద్ర లేని రాత్రుల నుంచి వచ్చిందే 'ద స్లీప్ కంపెనీ' అంటోందీ ఐఐఎం గ్రాడ్యుయేట్. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలో ఓ చిన్న పల్లెటూరు ప్రియాంకది. వీళ్ల కుటుంబం చండీగఢ్‌లో స్థిరపడింది. ఇంటర్ వరకూ అక్కడే చదివి ఇంజినీరింగ్‌కి దిల్లీ వెళ్లిందీమె. కానీ ఎందుకో ఆ చదువు అంత ఆసక్తిగా అనిపించేది కాదట. ఆ సమయంలోనే ఫిల్ నైట్ 'షూ డాగ్', వాల్టర్ ఐసాక్‌సన్ రాసిన 'స్టీవ్ జాబ్స్' పుస్తకాలు ఆమె ఆలోచనలకు స్పష్టతను ఇచ్చాయి. నచ్చిందే చేయాలని చెప్పే ఆ పుస్తకాల స్ఫూర్తితో ఐఐఎం-కలకత్తా నుంచి ఎంబీఏ చేసి, జేపీమోర్గాన్ చేజ్‌లో కెరియర్ ప్రారంభించింది ప్రియాంక. అక్కణ్ణుంచి సింగపూర్‌లోని ఫ్రాస్ట్ అండ్ సాలివిన్ కంపెనీకి వెళ్లింది. అదీ నచ్చలేదు. 'ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్' మార్కెటింగ్ విభాగంలో అవకాశం వచ్చింది. కొద్దికాలంలోనే పాంపర్స్ విభాగానికి ఇండియా హెడ్‌గా ఎదిగి, ఎన్నో అవార్డుల్నీ అందుకుంది. కథ ఇక్కడే మలుపు తిరిగింది. బాబు పుట్టడం, నిద్రలేమి, సొంతంగా ఏదైనా చేయాలన్న ఆలోచన ఆమెను కుదురుగా ఉండనీయలేదు. 'ఓ ధనవంతుడిగా చనిపోవడం పెద్ద విషయం కాదు. నేనేదో సాధించానన్న సంతృప్తితో నిద్రపోవాలి' అన్న స్టీవ్ జాబ్స్ మాటలు ఆమెను బాగా ఆకట్టుకున్నాయి. దాంతో ఉద్యోగానికి రిజైన్ చేసేసింది. 'కోటిరూపాయల పైనే జీతం... ఎవరైనా వదులుకుంటారా' అని అంతా వద్దన్నారు. క్లాస్‌మేట్, భర్త హర్షిల్ మాత్రం తనతోనే ఉన్నాడు.

**వెయ్యికి పైగా ప్రయోగాలు!**

'నిద్రపట్టక సరైన పరుపుకోసం బ్రాండ్‌లన్నీ వెతికా. ఏదీ సౌకర్యంగా అనిపించలేదు. ఆరోగ్యానికి కీలకం నిద్రే కదా. నిద్రలేమితో ఎందరో నానా కష్టాలు పడుతున్నారు. జీవితంలో సుమారు 26 సంవత్సరాలు నిద్రలోనే గడుపుతాం. అందుకే దీన్ని సీరియస్‌గా తీసుకుని మార్కెట్‌ను స్టడీ చేశా. ఈ రంగంలో 1960ల్లో వచ్చిన మెమరీ ఫోమ్ తరవాత చెప్పుకోదగ్గ ఆవిష్కరణ రాలేదు. ఏడాదిన్నరపాటు ప్రపంచవ్యాప్తంగా నిద్రశాస్త్రం గురించిన సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలను కలిశాం. డీఆర్‌డీవో రిటైర్డ్ మెటీరియల్ సైంటిస్ట్ డాక్టర్ త్రిపాఠి సహకారంతో వెయ్యికి పైగా ప్రయోగాలు చేశాం. నా జీవితంలో అది అత్యంత అధ్వాన్న సమయం. ఒక దశలో ఉద్యోగం మాని తప్పుచేశానా అనిపించింది. చివరకు సూపర్ స్ట్రెచీ స్మార్ట్‌గ్రిడ్ టెక్నాలజీ పరుపును రూపొందించారు త్రిపాఠీ. 2019లో కంపెనీ నెలకొల్పి ఈ టెక్నాలజీకి పేటెంట్‌నీ అందుకున్నాం' అంటారామె.

'మా పరుపులో హైపర్ ఎలాస్టిక్ పాలిమర్‌ను ఉపయోగించాం. అంటే- ఉన్నదాని కన్నా పదిరెట్లు ఎక్కువగా సాగి మళ్లీ యథాస్థితికి వస్తుంది. దాంతో బరువు, పడుకునే భంగిమలకి అనుగుణంగా ఉంటూ, సౌకర్యాన్నిస్తుంది. వెన్నునొప్పి ఉండదు. నాణ్యత, మన్నికలో ఎక్కడా రాజీపడలేదు. నిద్రశాస్త్రంలోనే ఇదో విప్లవం...' అంటూ దీన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారు. డీ2సీ ద్వారా నేరుగా ఫ్యాక్టరీ నుంచి ఇంటికే డెలివరీ చేయడం, సోషల్‌మీడియా ద్వారా కస్టమర్లతో టచ్‌లో ఉండటం, వంద రోజుల ఉచిత ట్రయల్ ... వంటి విభిన్న అంశాలతో తక్కువ సమయంలోనే వినియోగదారుల్ని ఆకట్టుకోగలిగారు. ప్రధానంగా ఆన్‌లైన్ అమ్మకాలే అయినప్పటికీ పలుచోట్ల ఆఫ్‌లైన్ స్టోర్లనీ తెరిచారు. ప్రారంభించిన నాలుగున్నరేళ్లలోనే వ్యాపారం దాదాపు రూ.500 కోట్లకు చేరింది.

**కృత్రిమ మేధతో...**

'భవిష్యత్తు డీప్ టెక్ ఉత్పత్తులదే' అంటూ సెన్స్ ఏఐ స్లీప్ అనలైజింగ్ పిల్లో ద్వారా మరోసారి మార్కెట్లోకి వచ్చారు ప్రియాంక. 'కృత్రిమ మేధతో పనిచేసే తొలి స్మార్ట్‌గ్రిడ్ పిల్లో ఇది. సెన్స్ ఏఐ అనేది ఆధునిక స్లీప్ ట్రాకింగ్ టెక్నాలజీ. ఇందులో లో-ఎనర్జీ రాడార్ టెక్నిక్‌ని వాడటంతో నిద్రకి ఆటంకం లేకుండానే వినియోగదారుల నిద్రాసమయాన్నీ నాణ్యతనీ శరీర కదలికల్నీ గుండెవేగాన్నీ శ్వాసరేటునీ లెక్కించి యాప్‌కి పంపిస్తుంది. దానిద్వారా ఎవరికి వాళ్లు తమ నిద్రా సమస్యల్ని తెలుసుకుని మంచి నిద్రకోసం తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే ఏఐ ఆవిష్కరణలమీదే దృష్టి పెడతా' అంటోన్న ప్రియాంక గ్లోబల్ కంఫర్ట్ టెక్ పరిశ్రమలో అడుగుపెట్టిన కొద్దికాలంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె ముందుచూపు ప్రశంసనీయమే కదూ!



# విద్యార్థీ డబ్బు లెక్క చూసుకో!

**ఆకాంక్ష, ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఖర్చులకోసం నెలకు రూ.6వేలు ఇస్తారు ఇంట్లో. కానీ ౨౦వ తేదీ వచ్చేసరికి వాలెట్ ఖాళీ అయిపోతుంది. డబ్బులంటూ ఇంట్లో మళ్లీ అడుగుతుంది.**

ఆకాంక్ష, ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఖర్చులకోసం నెలకు రూ.6వేలు ఇస్తారు ఇంట్లో. కానీ 20వ తేదీ వచ్చేసరికి వాలెట్ ఖాళీ అయిపోతుంది. డబ్బులంటూ ఇంట్లో మళ్లీ అడుగుతుంది. ఈ పరిస్థితి అమ్మానాన్నల్ని అసహనానికి గురిచేస్తుంటుంది. విద్యార్థులేమో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎంజాయ్‌మెంట్ అంటే...
తల్లిదండ్రులేమో డబ్బు విలువ తెలుసుకునేది ఇంకెప్పుడు అంటారు. ఈ సమస్యకు పరిష్కారమేంటి?
కాలేజీ అంటేనే రంగుల ప్రపంచం. చదువులొక్కటేనా... స్నేహితులూ, సరదాలూ, ఫ్యాషన్లూ, సినిమాలూ, షికార్లూ, షాపింగ్‌లూ, వారాంతపు విహారాలూ! వాటితోపాటే ఆర్థిక సవాళ్లు. పిల్లలకు చెలగాటం తల్లిదండ్రులకు ప్రాణసంకటంలా ఉంటుంది పరిస్థితి. ఇది అదుపు తప్పకుండా జాగ్రత్త పడాల్సిందే!

**తల్లిదండ్రులు ఏం చేయాలంటే...**

1. పిల్లల్ని బడ్జెట్ వేసుకోమనండి. అవసరాలు, పొదుపు, సరదాలు... మూడు విభాగాలుగా ఖర్చుల్ని విభజించుకోమనండి.
2. స్నేహితుల్లో ఈరోజు ఒకరు సినిమా అంటే, మర్నాడు ఇంకొకరు షాపింగ్ అంటారు. అన్నింటికీ సిద్ధమైపోకుండా జాగ్రత్త పడమనాలి. వీటికి వెళ్లకపోవడం త్యాగం కాదు, తెలివైన నిర్ణయం. సమయం, డబ్బు రెండూ ఆదా అని వివరంగా చెప్పండి.
3. చాలావరకూ పైచదువులకు రుణాలు తీసుకుంటున్నారు. డిగ్రీ పూర్తవగానే ఈఎంఐ మొదలవుతుంది. అందుకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని చెప్పండి.

**విద్యార్థులు ఏం చేయాలంటే..**

1. ఔటింగ్స్ కోసం కొంత మొత్తం అనుకుని దాన్లోనే ఖర్చు చేయండి.
2. మీ బడ్జెట్ సహకరించకపోతే, బెస్ట్ ఫ్రెండ్ అయినా ఈసారి కుదరదు, తర్వాత చూద్దామని చెప్పండి.
3. చదువు పూర్తవగానే లోన్ తీర్చాలి. అంటే ఉద్యోగం తప్పనిసరి. చదువు ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోండి. చదువు, ఉద్యోగం, డబ్బు... వీటి విషయంలో ప్రణాళిక, క్రమశిక్షణతో ఉండండి.
4. ఖర్చులకు తల్లిదండ్రులు ఇచ్చిన మొత్తంలో నెలాఖరుకు రూ.500 మిగిల్చి చూడండి. ఎంత సంతృప్తినిస్తుందో!
5. ఆర్థిక విషయాలు నేర్చుకోవడానికి కాలేజీ రోజులకి



మించిన సమయం ఉండదు. నేటి పొదుపు బాట, రేపటికి ఆర్థిక బాసట.





# పెళ్లి దుస్తులపై పెట్స్..

పెళ్లి జీవితంలో ఒకేసారి వచ్చే వేడుక. అందుకే దీన్ని వినూత్నంగా జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు ఈతరం అమ్మాయిలు. ఈ క్రమంలోనే కొంతమంది వధువులు తమ పెంపుడు జంతువుల్నీ తమ వివాహంలో ఏదో ఒకలా భాగం చేయడం, తద్వారా వాటిపై తమకున్న ప్రేమను చాటుకోవడం చూస్తుంటాం. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ముగ్ధా ఖత్రి కూడా అచ్చం ఇలాంటి ఓ వినూత్న ఆలోచనే చేసింది.
పెళ్లి జీవితంలో ఒకేసారి వచ్చే వేడుక. అందుకే దీన్ని వినూత్నంగా జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు ఈతరం అమ్మాయిలు. ఈ క్రమంలోనే కొంతమంది వధువులు తమ పెంపుడు జంతువుల్నీ తమ వివాహంలో ఏదో ఒకలా భాగం చేయడం, తద్వారా వాటిపై తమకున్న ప్రేమను చాటుకోవడం చూస్తుంటాం. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ముగ్ధా ఖత్రి కూడా అచ్చం ఇలాంటి ఓ వినూత్న ఆలోచనే చేసింది. స్వతహాగా జంతు ప్రేమికురాలైన ఆమె.. తన పెట్స్‌కే కాదు, వివిధ ప్రమాదాల బారి నుంచి తాను కాపాడిన మూగజీవాలకూ తన పెళ్లిలో భాగం కల్పించింది. ఈ క్రమంలో చిత్రీకరించిన వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా ప్రస్తుతం అది వైరల్‌గా మారింది. ఆమె ఆలోచనను నెటిజన్లు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇంతకీ ముగ్ధ ఏం చేసింది?
ముగ్ధది డేహ్రాడూన్. చిన్న వయసు నుంచే మూగజీవాలంటే జాలి, ప్రేమ ఎక్కువ ఆమెకు! అభం శుభం తెలియని ఆ జంతువులు నిర్లక్ష్యానికి గురవడం, ఆకలికి అలమటించిపోవడం, నిలువ నీడలేక ఇబ్బందులు పడడం చూసి చలించిపోయేది. ఎలాగైనా వీటి సంరక్షణ బాధ్యతలు తాను తీసుకోవాలని భావించిన ముగ్ధ.. 17 ఏళ్ల వయసు నుంచే మూగజీవాల సంరక్షణకు నడుం బిగించింది. ఉద్యోగం వదులుకొని మరీ!
ఈ క్రమంలోనే వీధి కుక్కలు, పిల్లులు, ప్రమాదాలకు గురైన మూగజీవాల్ని అక్కున చేర్చుకొని వాటి కోసం ప్రత్యేకంగా నివాస స్థలాలు ఏర్పాటుచేసేది ముగ్ధ. ఇరుగుపొరుగు వారు, స్నేహితులు, ఇతర స్వచ్ఛంద సంస్థల నుంచి నిధులు సేకరించి వాటి కడుపు నింపడం, ఇతర కనీస సౌకర్యాలు సమకూర్చడం.. వంటివి చేసేది. ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగంలో స్థిరపడినా.. కొన్నాళ్ల పాటు అటు ఉద్యోగాన్ని, ఇటు మూగజీవాల సంరక్షణనూ బ్యాలన్స్ చేస్తూ వచ్చిందీ యానిమల్ లవర్. కానీ దీనివల్ల జంతు సంరక్షణపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నట్లు గమనించిన ముగ్ధ.. ఆపై ఉద్యోగాన్నీ వదిలేసి మూగజీవాల సంరక్షణకే తన పూర్తి సమయాన్ని కేటాయించింది. ఈ క్రమంలోనే 'హీలింగ్ సాథీ' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది. కుక్కలు, పిల్లులు, ఇతర మూగజీవాలకు నివాస స్థలాలు ఏర్పాటుచేయడం, ఆహారం అందించడం, ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం.. వంటివి ఈ ఎన్జీవో విధులు. అంతేకాదు.. ప్రత్యేక అవసరాలున్న జంతువులు, వివిధ ప్రమాదాల్లో గాయాల పాలైన మూగజీవాల్ని అక్కున చేర్చుకొని.. వాటికి తగిన చికిత్స అందించి అమ్మగా సాకుతోందీ పెట్ లవర్. ఇక మూగజీవాల సంరక్షణపై అందరిలో అవగాహన కల్పించడానికి పలు కార్యక్రమాలూ నిర్వహిస్తోంది ముగ్ధ.

**పెళ్లి దుస్తులపై ప్రత్యేకంగా!**

ఇలా ఇప్పటివరకు సుమారు రెండు వేలకు పైగా మూగజీవాల్ని కాపాడి వాటి సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తోంది ముగ్ధ. అంతటితో ఆగకుండా వాటిపై తనకున్న ఇష్టాన్ని ఇటీవలే మరో రూపంలో బయటపెట్టింది. ఈ మధ్యే పెళ్లి పీటలెక్కిన ముగ్ధ.. ఇన్నేళ్లుగా తాను కాపాడిన మూగజీవాల్నీ తన పెళ్లిలో భాగం చేయాలనుకుంది. ఈ క్రమంలోనే ఓ వినూత్న ఆలోచన చేసింది. ఎరుపు రంగు భారీ ఎంబ్రాయిడరీ లెహెంగాలో నవవధువుగా ముస్తాబైన ఈ పెట్ లవర్.. అదే రంగు షీర్ వెడ్డింగ్ వెయిల్‌ను ధరించింది. అయితే దానిపై తాను కాపాడిన కుక్కలు, పిల్లుల బొమ్మల్ని గోల్డ్ జరీతో ఎంబ్రాయిడరీ చేయించుకుంది. ఇదిలా ఉంటే.. పెళ్లి మండపంలోకి నడిచొచ్చే క్రమంలో తెలుపు రంగు చద్దర్ దుపట్టాను ఎంచుకున్న ఆమె.. దానిపై తాను కాపాడిన మూగజీవాల పాదాల అచ్చుల్ని ముద్రించుకొని ప్రత్యేకంగా కస్టమైజ్ చేయించుకుంది. 'ప్రేమ, ఐకమత్యంతోనే మూగజీవాల్ని కాపాడచ్చ'న్న సందేశం వచ్చేలా ఎంబ్రాయిడరీతో హంగులద్దింది ముగ్ధ.

**యాక్సెసరీస్‌పై ఇలా!**

అంతేకాదు.. ఇక చేతికి అలంకరించుకున్న కలీరాల్నీ తనకిష్టమైన కుక్కలు, పిల్లుల ముఖాలు-పాద ముద్రలు, తన పెట్స్ పేర్లతో ప్రత్యేకంగా డిజైన్ చేయించుకుంది. ఇక తన పెళ్లిలో అన్నింటికంటే హైలైట్ అయిన విషయం ఏంటంటే.. తాను మొదట కాపాడిన టార్జాన్ అనే కుక్క చేతుల మీదుగా వెడ్డింగ్ రింగ్స్ అందుకొని.. వధూవరులు వాటిని ఒకరికొకరు తొడిగించుకోవడం విశేషం. ఇలా తన వివాహంలో మూగజీవాలపై తనకున్న అమితమైన ప్రేమను చాటుకుంది ముగ్ధ. ఆమె వినూత్న ఆలోచన చూసి పెళ్లికొచ్చిన వారంతా ఆమెను అభినందించారు. మరోవైపు తన పెళ్లిలో మూగజీవాలకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వీడియోగా చిత్రీకరించి ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా.. నెటిజన్లూ ఈ పెట్ లవర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియోను మీరూ చూసేయండి!

# ముఖేష్ కుమార్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా

ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఓడించి ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్నిఖరారు చేసుకుంది. ఓటమితో పాటు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఢిల్లీ ఆటగాడికి భారీ జరిమానా విధించబడింది. ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ ముఖేష్ కుమార్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించారు. మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు, ఫిట్టింగ్‌లను



దుర్వినియోగం చేయడానికి సంబంధించిన ఆర్టికల్ 2.2 కింద లెవెల్ 1 ఉల్లంఘనకు ముఖేష్ కుమార్‌కు ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇవ్వబడింది. బుధవారం వాంఖడేలో ముంబై ఇండియన్స్ చేతిలో 59 పరుగుల తేడాతో ఓడిపోయిన ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ విజయంతో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన 4వ జట్టుగా నిలిచింది. గతంలో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు అర్హత సాధించాయి. "ముఖేష్ కుమార్ ఐపీఎల్ ఆర్టికల్ 2.2 లెవెల్ 1 ఉల్లంఘనను అంగీకరించారు."అని ఐపీఎల్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రవర్తన నియమావళి మొదటి స్థాయి ఉల్లంఘనకు మ్యాచ్ రిఫరీ నిర్ణయం చెల్లుతుంది. బుధవారం ముఖేష్ కుమార్ తన 4 ఓవర్లలో 48 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ముఖేష్ చివరి ఓవర్లో 3 సిక్సర్లు, రెండు ఫోర్లతో 27 పరుగులు వచ్చాయి.అంతకుముందు ఢిల్లీ ఓటమి తర్వాత ప్రధాన కోచ్ హేమాంగ్ బదానీ మాట్లాడుతూ.. సీజన్ అంతటా ఓపెనర్లను కనుగొనలేకపోవడం జట్టు వైఫల్యానికి ఒక కారణమని అన్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ 13 మ్యాచ్‌ల్లో ఏడు ఓపెనింగ్ జంటలను ప్రయత్నించింది కానీ పెద్దగా విజయం సాధించలేదు. ఇప్పుడు ఆ జట్టు శనివారం తమ చివరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడనుంది.

# పాల్ స్టిర్లింగ్ 10000 పరుగుల మైలురాయి

## చరిత్ర తిరగ రాసిన ఐర్లాండ్ ఓపెనర్

ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఐర్లాండ్‌కు నాయకత్వం వహిస్తున్న పాల్ స్టిర్లింగ్, క్రికెట్ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిని అధిగమించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్‌లో 10000 పరుగులు పూర్తి చేసిన తొలి ఐర్లాండ్ క్రికెటర్‌గా నిలిచాడు. ఈ అరుదైన ఘనతను అతను వెస్టిండీస్‌పై జరిగిన తొలి వన్డేలో తన 37వ పరుగుతో సాధించాడు. కుడిచేతి ఓపెనర్ అయిన స్టిర్లింగ్ ఆ మ్యాచ్‌లో 54 పరుగులు చేసి నిష్క్రమించాడు, ఇది అతని 57వ అంతర్జాతీయ అర్ధ సెంచరీ కావడం విశేషం. 2008లో న్యూజిలాండ్‌తో వన్డేల్లో అరంగేట్రం చేసిన స్టిర్లింగ్, 2009లో %u%20ల్లో, 2018లో టెస్టుల్లో ఐర్లాండ్ తరఫున అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు మూడు ఫార్మాట్లలోనూ అద్భుతమైన ఆటతీరు కనబరిచాడు.పాల్ స్టిర్లింగ్ 10000 అంతర్జాతీయ పరుగులు చేసిన 97వ ఆటగాడిగా కూడా నిలిచాడు. అతని తరువాత ఐర్లాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు ఆండ్రూ బాల్బిర్నీ, ఇతను 6055 పరుగులతో రెండవ స్థానంలో ఉన్నాడు. బాల్బిర్నీ కూడా వెస్టిండీస్‌పై మొదటి వన్డేలో స్టిర్లింగ్‌కు జతగా ఓపెనింగ్ చేశారు. ఐర్లాండ్ క్రికెట్ చరిత్రలో మరిన్ని గొప్ప ఆటగాళ్లు ఉన్నా, కెవిన్ ఓ'బ్రెయిన్ 2011 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌పై చేసిన అసాధారణ శతకంతో చిరస్మరణీయుడిగా నిలిచాడు. అతను 5850 పరుగులతో మూడవ స్థానంలో ఉన్నాడు. మరొక దిగ్గజమైన ఆటగాడు విలియం పోర్టర్‌ఫీల్డ్ 5480 పరుగులతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఐర్లాండ్ భవిష్యత్తు క్రికెట్ ఆశలుగల యువ ఆటగాడు హ్యారీ టెక్టర్ 3732 పరుగులతో ఐదవ స్థానంలో కొనసాగుతున్నాడు. స్టిర్లింగ్ మొత్తం 16 అంతర్జాతీయ సెంచరీలు సాధించి, మూడు ఫార్మాట్లలోనూ సెంచరీలు చేసిన అరుదైన ఐర్లాండ్ క్రికెటర్‌గా గుర్తింపు పొందాడు. దశాబ్దానికి పైగా ఐర్లాండ్ బ్యాటింగ్ లైనప్‌కు మూలస్తంభంగా నిలిచిన ఈ ఆటగాడు, ఇప్పటికీ మైదానంలో అదే స్థాయిలో ప్రదర్శనను కొనసాగిస్తుండటం జట్టు కోసం గర్వకారణం. అతని నాయకత్వంలో, ఐర్లాండ్ వెస్టిండీస్‌తో సిరీస్‌ను గెలవాలనే ధీమాతో ఉంది. ఈ అరుదైన ఘనతతో పాల్ స్టిర్లింగ్ పేరు ఐర్లాండ్ క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. పాల్ స్టిర్లింగ్ సాధించిన ఈ ఘనత కేవలం వ్యక్తిగత మైలురాయిగా మాత్రమే కాకుండా, ఐర్లాండ్ క్రికెట్ అభివృద్ధికి చక్కటి ప్రతీకగా నిలుస్తోంది. ఒక అసోసియేట్ సభ్య దేశం నుంచి వచ్చి, ప్రపంచ స్థాయిలో ఈ స్థాయి విజయాలను నమోదు చేయడం అనేది యువ క్రికెటర్లకు ప్రేరణగా ఉంటుంది. స్టిర్లింగ్ నైపుణ్యం, కట్టుదిట్టమైన నిబద్ధత, ఆటపై అతని ప్రేమ వల్లే ఈ స్థాయికి చేరుకోగలిగాడు. అతని ప్రదర్శనలు ఐర్లాండ్‌ను కేవలం సహజంగా ఆడే జట్టుగా కాకుండా, పోటీ చేయగల శక్తివంతమైన బృందంగా తీర్చిదిద్దాయి. యువ క్రికెటర్లు అతని ప్రయాణం నుంచి ఎంతో నేర్చుకోవచ్చు. చిన్న దేశం నుంచి వచ్చినా గానీ, కృషి, పట్టుదల, విజ్ఞానం ఉంటే ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించవచ్చని స్టిర్లింగ్ నిరూపించాడు.






# 11వ సారి ప్లే ఆఫ్స్ కు ముంబై..

మరో మ్యాచ్ మిగిలి ఉండగనే ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో 59 పరుగులతో నెగ్గిన ముంబై.. తమ కెరీర్లో 11వ సారి నాకౌట్ కు అర్హత సాధించింది. తాజా ఫలితంతో ఢిల్లీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇక ముంబైలోని వాంఖెడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్య కుమార్ యాదవ్ అజేయ ఫిఫ్టీ (43 బంతుల్లో 73 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ముఖేశ్ కుమార్ రెండు వికెట్లు తీసి టాప్ గా నిలిచినా, భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఇక ఛేజింగ్ లో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. మిడిలార్డర్ బ్యాటర్ సమీర్ రిజ్వీ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ శాంట్నర్ (3/11) పొదుపుగా బౌలింగ్ చేయడంతోపాటు మూడు కీలక వికెట్లు తీశాడు. బ్యాటింగ్ కు కష్టసాధ్యమైన ఈ పిచ్ పై ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై కాస్త కష్టపడింది. స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (5) వికెట్ కు త్వరగానే కోల్పోయిన ముంబైని.. ర్యాన్ రికెల్టన్ (25), విల్ జాక్స్ (21) ఆదుకున్నారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 25 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ నిర్మించారు. ఆ తర్వాత కొద్ది తేడాతో వీరిద్దరూ వెనుదిరిగినా, సూర్య మాత్రం తన మాస్ బ్యాటింగ్ చూపించాడు. ఆరంభంలో ఆచి తూచి ఆడిన సూర్య.. ఇన్నింగ్స్ స్లాగ్ ఓవర్లలో రెచ్చిపోయాడు. అగ్నికి వాయువు తోడైనట్లు చివర్లో నమన్ ధీర్ (24 నాటౌట్) వేగంగా ఆడాడు. అంతకుముందు తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (27) ఫర్వాలేదనిపించాడు. చివరి 21 బంతుల్లో 57 పరుగులను సూర్య, నమన్ సాధించడం విశేషం. అనారోగ్యం కారణంగా ఈ మ్యాచ్ కు రెగ్యులర్ కెప్టెన్ అక్షర్ పటేల్ దూరం కావడంతో ఢిల్లీ బలహీన పడింది. ఈక్రమంలో డుప్లెసిస్ నాయకత్వ బాధ్యతలు వహించాడు. అయితే కీలకమైన మ్యాచ్ లో భారీ టార్గెట్ ఛేదించడంలో ఢిల్లీ బ్యాటర్లు తేలిపోయారు. పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కేఎల్ రాహుల్ (11), డుప్లెసిస్ (6), అభిషేక్ పొరెల్ (6) లను కోల్పోయి, ఛేజింగ్ లో వెనకబడింది. ఈ క్రమంలో రిజ్వీతోపాటు విప్రజ్ నిగమ్ (20) కాస్త వేగంగా ఆడే ప్రయత్నం చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత రిజ్వీతోపాటు ట్రిస్టన్ స్టబ్స్ (2), అశుతోష్ శర్మ (18) త్వరగా ఔట్ కావడంతో ఢిల్లీ మ్యాచ్ నుంచి ఔటయిపోయింది. ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ లతోపాటు ముంబై కూడా టాప్-లో స్థానం సంపాదించి, ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది.

# రోహిత్ ప్రపోజల్‌కు బీసీసీఐ నో!

టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడం వెనుక సంచలన కారణాలున్నాయని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎంఎస్ ధోనీ తరహాలో తన వీడ్కోలును ప్లాన్ చేసుకునేందుకు రోహిత్ చేసిన ప్రతిపాదనను బీసీసీఐ తిరస్కరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రోహిత్ టెస్ట్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది.2014లో ఆసీస్ పర్యటనలో ఉన్నప్పుడు ఎంఎస్ ధోనీ సిరీస్ మధ్యలోనే టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే తరహాలో, త్వరలో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటనలో కొన్ని టెస్టు మ్యాచ్‌లకు నాయకత్వం వహించి, ఆ తర్వాత సిరీస్ మధ్యలో టెస్టుల నుంచి వైదొలగాలని రోహిత్ భావించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ బీసీసీఐ సెలక్టర్ల ముందు ఒక ప్రతిపాదన ఉంచినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, హిట్‌మ్యాన్ చేసిన ఈ ప్రతిపాదనకు బీసీసీఐ సుముఖత వ్యక్తం చేయలేదని తెలిపాయి.కీలకమైన ఇంగ్లాండ్ సిరీస్‌లో జట్టు నాయకత్వంలో స్థిరత్వం ఉండాలని, సిరీస్ మధ్యలో కెప్టెన్ మారడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని సెలక్టర్లు భావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ ప్రపోజల్‌ను సున్నితంగా తిరస్కరించారని, ఒకవేళ సిరీస్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే ఆటగాడిగా కొనసాగవచ్చునని చెప్పారట. అలాగే కెప్టెన్‌గా మాత్రం పూర్తి సిరీస్‌కు ఒక్కరే ఉండాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు సమాచారం. దీంతో ఇంగ్లాండ్ తో సిరీస్‌కు ముందే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించినట్లు కథనాలు వెలువడుతున్నాయి.మరోవైపు, రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కొద్ది రోజులకే విరాట్ కోహ్లీ కూడా ఆ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. దీంతో భారత జట్టులో తీవ్ర నాయకత్వ లేమి ఏర్పడింది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ తదుపరి టెస్టు కెప్టెన్ ఎంపిక కోసం కసరత్తు చేస్తోంది. హిట్‌మ్యాన్ స్థానంలో తదుపరి టెస్ట్ కెప్టెన్‌ను ఎంపిక చేసే క్రమంలో ఇప్పటికే గిల్, రిషబ్ పంత్ ఇద్దరితోనూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ అనధికారిక చర్చలు నిర్వహించినట్లు సమాచారం. బుమ్రా, గిల్ కెప్టెన్సీ రేసులో ముందంజలో ఉన్నారని కథనాలు వస్తున్నాయి. గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వడం గురించి బీసీసీఐలోని ఒక సెలక్టర్ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వైస్ కెప్టెన్‌గా అయితే బాగా సరిపోతాడని ఆ సెలెక్టర్ అన్నట్లు టాక్.అయితే భారత్ తదుపరి టెస్టు కెప్టెన్ ఎవరనేదానిపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ పర్యటనలో భారత జట్టుకు గిల్ నాయకత్వం వహించగలడని అభిప్రాయపడ్డాడు. రిషబ్ పంత్ వైస్ కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉందన్నాడు. 'భవిష్యత్ కెప్టెన్లు మన సూపర్ కెప్టెన్ల (ధోని, రోహిత్, కోహ్లీ) స్థాయికి చేరుకోవడానికి రెండేళ్లు పట్టొచ్చు. వారందరూ కెప్టెన్సీకి భిన్నమైన విధానాన్ని తీసుకున్నారు"భారత కెప్టెన్సీకి ప్రధాన పోటీదారులుగా గిల్, పంత్, శ్రేయస్ అయ్యర్‌ను చూసినప్పుడు ధోనీ, రోహిత్, విరాట్ వంటి ఆటగాళ్లను కలిసి చూసినట్లు అనిపిస్తుంది. గిల్ బహుశా ఎక్కువ పోటీతత్వం ఎదుర్కొంటాడు. ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు వెంటనే అంపైర్‌ను అడుగుతాడు. రిషబ్ పంత్ స్టంప్స్ వెనుక నుంచి మ్యాచ్‌లో చాలా ఉత్సాహంగా ఉంటున్నాడు. శ్రేయస్ అయ్యర్ కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు' అని సన్నీ వ్యాఖ్యానించాడు.






# ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఆడాలని మెసేజ్‌లు వస్తున్నాయి

## ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బెన్ కట్టింగ్

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బెన్ కట్టింగ్ పేరును రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులు అస్సలు మరిచిపోరు. ఐపీఎల్ 2016 ఫైనల్‌ను ఆర్‌సీబీ అభిమానులకు ఈ ఆసీస్ ఆటగాడు పీడకలగా మిగిల్చాడు. ఆ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన బెన్ కట్టింగ్.. బెంగళూరు వేదికగా ఆర్‌సీబీ జరిగిన ఫైనల్లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆరెంజ్ ఆర్మీకి టైటిల్ అందించాడు.చివర్లో బ్యాటింగ్ వచ్చి కేవలం 15 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 39 పరుగులు చేసిన బెన్ కట్టింగ్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 208 పరుగుల భారీ లక్ష్యాన్ని అందించాడు. ఆ తర్వాత డేంజరస్ క్రిస్ గేల్‌తో పాటు కేఎల్ రాహుల్‌లను ఔట్ చేసి ఆర్‌సీబీ పతనాన్ని శాసించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.తాజాగా ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మ్యాచ్ గురించి మాట్లాడిన బెన్ కట్టింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బెంగళూరులోని ఆ రాత్రిని అస్సలు మరిచిపోలేనని తెలిపాడు. తాను మర్చిపోదామనుకున్న అభిమానులు రోజు వందల మెసేజ్‌లతో గుర్తు చేస్తారని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఇతర జట్లలోకి రిప్లేస్‌మెంట్‌గా రావాలని రోజుకు 150 మెసేజ్‌లు వస్తున్నాయని చెప్పాడు.'నేను నా ప్రైవేట్ ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌లను చూస్తే, ప్రతిరోజూ 150 మెసేజ్‌లు ఉంటాయి, అందులో '%=జబీ%కి వ్యతిరేకంగా వచ్చే ఏ జట్టుకైనా ఐపీఎల్‌లో రీప్లేస్‌మెంట్‌గా అందుబాటులో ఉండగలవా?' అని అభిమానులు ప్రశ్నిస్తుంటారు'అని బెన్ కట్టింగ్ చెప్పుకొచ్చాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తన ప్రయాణాన్ని ఎప్పుడూ మరిచిపోలేనని చెప్పాడు.

# ఆర్సీబీలోకి ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు అదిరే న్యూస్. 17పాయింట్లతో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన ఆర్సీబీ, ఈసారి ఛాంపియన్‌గా నిలవడమే టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే జట్టులో కీలక మార్పు చేసింది. టీ 20 స్పెషలిస్ట్‌ను రంగంలోకి దింపింది. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరంటే?ఐపీఎల్ పునః ప్రారంభమైన తర్వాత ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్ భారత్‌కు వచ్చాడు. కానీ, అతడు ప్లేఆఫ్స్‌కు అందుబాటులో ఉండడం లేదు. మే 29న ఇంగ్లాండ్– వెస్టిండీస్ వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ నేపథ్యంలో బెతెల్ మళ్లీ తన స్వదేశం వెళ్లనున్నాడు. ఈ కారణంగా ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు దూరం కానున్నాడు. దీంతో ఆర్సీబీ అతడి రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. బెతెల్ స్థానంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సీఫెర్ట్‌ను తీసుకున్నట్లు గురువారం వెల్లడించింది.ఆర్సీబీకి టిమ్ సీఫెర్ట్‌తో రూ.2 కోట్లకు అగ్రిమెంట్ కుదిరింది. అతడు మే 24 తర్వాత జట్టుతో చేరనున్నాడు. ఈ సీజన్‌లో ఆర్సీబీ మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచే బెతెల్‌కు ఆఖరిది. ఆ తర్వాత బెతెల్ స్థానంలో సీఫెర్ట్ రానున్నాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మే 27న ఆర్సీబీ లీగ్‌లో తమ చివరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో సీఫెర్ట్ బరిలో దిగే ఛాన్స్ ఉంది.కాగా, ఇప్పటి దాకా 66 టీ20లు ఆడిన సీఫెర్ట్ 142.86 స్ట్రైక్ రేట్‌తో 1540 పరుగులు చేశాడు. ఇందులో 80 సిక్స్‌లు ఉండడం విశేషం. ఈ ఏడాది ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. 2025లో సీఫెర్ట్ 5 మ్యాచ్‌లు ఆడగా 207.50 స్ట్రైక్ రేట్‌తో 249 పరుగులు చేశాడు. ఇక సీఫెర్ట్ 2021లోనే ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. 2021– 22 రెండు సీజన్లలో కలిపి కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడాడు.మే 23న బెంగళూరు చిన్నస్వామి వేదికగా ఆర్సీబీ– సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. దీంతో ఈ మ్యాచ్‌ను లఖ్‌నవూ ఎకాన స్టేడియానికి తరలించారు.



## అవ్యాజ్యమైన "అమ్మ" ప్రేమకు సాదర సన్మాన "వైభవం"


### మాతృమూర్తి ముఖ్య అతిథిగా "వైభవం" గా ప్రి-రిలీజ్ వేడుక!

తమకు జన్మనిచ్చి, పెంచి పెద్ద చేసి ప్రయోజకుల్ని చేయడమే కాకుండా... కార్పొరేట్ ఉద్యోగాలను వదిలిపెట్టి, సినిమా రంగంలో తమ ఉనికిని చాటుకోవాలన్న తమ తపనను కూడా ప్రోత్సహించిన తమ మాతృమూర్తిని సాదరంగా సత్కరించుకున్నారు "దర్శకహీరో ద్వయం" సాత్విక్ - రుత్విక్!! విద్యాధికులైన ఈ సోదరుల్లో.. తమ్ముడు సాత్విక్ దర్శకుడిగా అన్నయ్య రుత్విక్ హీరోగా పరిచయమవుతూ... తల్లి రమాదేవి నిర్మాతగా రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ "వైభవం" ఈ శుక్రవారం (మే 23) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, ప్రసాద్ ల్యాబ్ లో నిర్వహించిన "వైభవం" ప్రి - రిలీజ్ వేడుకలో... తమ మాతృమూర్తి రమాదేవిని సాదరంగా సత్కరించుకున్నారు హీరో రుత్విక్ - డైరెక్టర్ సాత్విక్. అంతేకాదు తమ మాతృమూర్తే ముఖ్య అతిథిగా వేడుకను నిర్వహించుకున్నారు!!

"చిన్నప్పటి నుంచి... చదువులో, ఆటపాటల్లో అన్నిటా ముందుండి, మంచి ఉద్యోగాలు సంపాదించుకుని, తనకు ఎనలేని పుత్రోత్సాహం పంచి.. తమ ప్యాషన్ కోసం ఉద్యోగాలు విడిచిపెట్టి.. "వైభవం" చిత్రంతో సినిమా రంగ ప్రవేశం చేస్తున్న తన బిడ్డలు... ఈ రంగంలోనూ విజయబావుటా ఎగురవేస్తారనే నమ్మకం తనకుందని" అన్నారు స్వతహా లాయర్ అయిన రమాదేవి. "తమ మాతృమూర్తి తమ మీద పెట్టుకున్న నమ్మకం వమ్ము కాదని, "వైభవం" చిత్రం తమకు సినిమా రంగంలోనూ మంచి ఆరంభం ఇస్తుందని" హీరో రుత్విక్, దర్శకుడు సాత్విక్ పేర్కొన్నారు.

ఇంటిల్లిపాదీ కలిసి చూసి ఆస్వాదించతగ్గ చిత్రంగా మలిచిన "వైభవం" ఈనెల 23, శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తోందని, కుటుంబ విలువలతోపాటు... మానవతా విలువలు, భావోద్వేగాలు, సునిశిత హాస్యం కలగలిసిన ఈ చిత్రానికి అన్ని వర్గాల వారు పట్టం కడతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇస్తుండడం గర్వంగా ఉందని హీరోయిన్ ఇక్రా ఇద్రిసి అన్నారు. ఈ వేడుకలో ఈ చిత్రంలో ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన కె.ఎల్.ఎన్, అనంత్, సవిందర్ కూడా పాల్గొని.. "వైభవం" చిత్రంలో నటించే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు!!





## అపరాధం, రహస్యం, ప్రతీకారం అనే అంశాలతో గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో తెరకెక్కించిన 'కాన్ ఖజురా' మే 30 నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్

'బ్లాక్ వైట్ & గ్రే : లవ్ కిల్స్', 'ది వేకింగ్ ఆఫ్ ది నేషన్' వంటి సూపర్ హిట్ షోలను అందించిన తర్వాత సోనీ లీవ్ నుంచి సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ సిరీస్ 'కాన్ ఖజురా' రాబోతోంది. అత్యంత ప్రతిభావంతులైన రోషన్ మాథ్యూ, మోహిత్ రైనా, సారా జేన్ డయాస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ మే 30న ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్‌కు సిద్ధంగా ఉంది.
'కాన్ ఖజురా' ట్రైలర్‌ను కాసేపటి క్రితమే విడుదల చేశారు. అపరాధ భావన, రహస్యాలతో సాగించే జీవితం, ప్రతీకారంతో రగిలే వ్యక్తులను ఈ ట్రైలర్ మనకు చూపిస్తోంది. ఇది మాక్స్ (మోహిత్ రైనా), అషు (రోషన్ మాథ్యూ) అనే ఇద్దరు సోదరుల కథను మనకు చెబుతోంది. వారు జ్ఞాపకశక్తిని కోల్పోయి.. వాస్తవికతను తెలుసుకోలేక.. తమ చీకటి గతాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. 'కాన్ ఖజురా' అనేది అత్యంత ప్రశంసలు పొందిన ఇజ్రాయెల్ సిరీస్ 'మాగ్పీ' నుంచి తీసుకున్న సంగతి తెలిసిందే.నటి సారా జేన్ డయాస్ మాట్లాడుతూ.. ''కన్ ఖజురా'లో గ్రిప్పింగ్ స్టోరీ ఉంది. అపరాధం, కుటుంబం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి ఎన్నో అంశాలున్నాయి. నిషా పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఇలాంటి మల్టీ లేయర్ పాత్రను పోషించడం అంత సులభం కాదు' అని అన్నారు.'కన్ ఖజురా'లో మహేష్ శెట్టి, నినాద్ కామత్, త్రినేత్ర హల్దార్, హీబా షా, ఉషా నద్కర్ణి వంటి ప్రతిభావం తులైన నటీనటులు పని చేశారు. ఈ సిరీస్‌కు చందన్ అరోరా దర్శకత్వం వహించారు. అజయ్ రాయ్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఆడమ్ బిజాన్స్కి, ఓమ్రీ షెన్హార్, డానా ఈడెన్ ఈ షోను సృష్టించారు. యస్ స్టూడియోస్ లైసెన్స్‌తో రానున్న ఈ సిరీస్‌కు డోనా, షులా ప్రొడక్షన్స్ సపోర్ట్‌గా నిలిచాయి. మే 30 నుండి సోనీ LIVలో 'కన్ ఖజురా' ప్రత్యేకంగా ప్రసారం కానుంది.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'పెద్ది' హైదరాబాద్‌లోని మ్యాసీవ్ విలేజ్ సెట్‌లో లెన్తీ & క్రూషియల్ యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ ప్రారంభం

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో నిర్మిస్తున్న పెద్ది, లెన్తీ క్రూషియల్ షెడ్యూల్ హైదరాబాద్‌లోని మ్యాసీవ్ విలేజ్ సెట్‌లో ప్రారంభమౌతోంది.



"పెద్ది" లోని రా అండ్ రస్టిక్ బ్యాక్ డ్రాప్, మూలకథను ప్రతిబింబించేలా, ప్రేక్షకులకు ఓ ప్రత్యేక అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో టీం అద్భుతమైన వర్క్ చేస్తోంది. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా నేతృత్వంలో మ్యాసీవ్ విలేజ్ సెట్ ని నిర్మించారు. ఇక్కడ భారీ యాక్షన్ సీక్వెన్స్, టాకీ పోర్షన్ ని చిత్రీకరించనున్నారు.

ఇప్పటికే 30% షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం ప్రారంభమైన ఈ షెడ్యూల్ ద్వారా సినిమా ఓ కీలక దశను చేరుకోనుంది.
"ఉప్పెన" విజయం తర్వాత బుచ్చి బాబు సానా మరింత ప్రెస్టీజియస్ గా, ప్రతి విభాగాన్ని చాలా కేర్ తీసుకుంటూ గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారు.ఈ సినిమాలో రామ్ చరణ్ రస్టిక్ అండ్ రగ్గడ్ లుక్ లో కనిపించనున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు.ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## మే 23న రానున్న 'ఏస్' సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి

వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా 'ఏస్' అనే చిత్రం మే 23న ఆడియెన్స్ ముందుకు రానుంది. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7CS ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడిగా రుక్మిణి వసంత్ నటించారు. ఈ చిత్రాన్ని మే 23న రిలీజ్ చేయబోతు




న్నారు. ఈ సినిమాను శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి. శివ ప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ ఈవెంట్‌లో..
శ్రీ పద్మిణి సినిమాస్ అధినేత దర్శక, నిర్మాత బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ .. ''ఏస్' సినిమా ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అయినట్టు కనిపిస్తోంది. అందరి మొహాల్లో సంతోషం ఉంది. ఈ కథ, కారెక్టర్స్ అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయి. విజయ్ సేతుపతి గారు మళ్లీ అందరినీ ఆకట్టుకోబోతున్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి. అన్నీ సెట్ అయితే 'రొమాంటిక్ డాన్' అనే సినిమాను ఆయనతో త్వరలోనే ప్రకటిస్తాను. 'ఏస్' సినిమాగానూ అందరికీ ముందుగానే కంగ్రాట్స్. మే 23న ఈ చిత్రం పెద్ద విజయం సాధించబోతోంది' అని అన్నారు.

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మాట్లాడుతూ .. 'అరుముగ కుమార్ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. నాకు సినిమాలో మొదటి చాన్స్ ఇచ్చింది కూడా ఆయనే. మళ్లీ ఇప్పుడు ఆయనతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. ఇందులో యాక్షన్, రొమాన్స్ అన్నీ అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. తెలుగు డబ్బింగ్ చాలా బాగా ఉంది. బి. శివ ప్రసాద్ మల్టీ టాలెంటెడ్. ఆయనకు ఆల్ ది బెస్ట్. మే 23న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

దర్శక,నిర్మాత అరుముగ కుమార్ మాట్లాడుతూ .. ''ఏస్' సినిమాలో అన్ని రకాల అంశాలుంటాయి. యాక్షన్, రొమాన్స్, ఫన్ ఇలా అన్నీ రకాల ఎలిమెంట్స్ ఉంటాయి. ఫుల్ మీల్స్‌లా ఈ చిత్రం ఉంటుంది. అన్ని కమర్షియల్ అంశాలుంటాయి. విజయ్ సేతుపతి గారు ఆల్ రౌండర్. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మే 23న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు.

దివ్యా పిళ్లై మాట్లాడుతూ .. ''ఏస్' చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. విజయ్ సేతుపతి గారితో నటించడం సంతోషంగా ఉంది. మా సినిమాను అందరూ మే 23న చూడండి' అని అన్నారు.

నటుడు బబ్లూ పృథ్వీ మాట్లాడుతూ .. ''ఏస్' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన చిత్రం. ప్రస్తుతం వరుసగా ప్రాజెక్టులతో ఆడియెన్స్ ముందుకు వస్తున్నాను. 'ఏస్' ఫుల్ మీల్స్ లాంటి చిత్రం. కార్డ్‌లో ఏస్ అంటే ఒకటి.. అన్నింటి కంటే హయ్యస్ట్ కార్డ్. అరుముగ గారి మైండ్‌లో మొత్తం స్క్రిప్ట్ ఉంటుంది. విజయ్ సేతుపతి గారితో పని చేయడం ఆనందంగా ఉంది. రుక్మిణి, దివ్య గారికి లాంగ్వేజ్ ప్రాబ్లం వల్ల డైలాగ్స్ కాస్త ఇబ్బంది అయింది. కానీ ఈ సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ఫుల్ ఫన్ ఉంటుంది. ఇది డార్క్ కామెడీతో రాబోతోన్న చిత్రం. అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

## శరవేగంగా రామ్‌చరణ్ పెద్ది షూటింగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో రూపొందు తున్న భారీ చిత్రం 'పెద్ది' సినిమా షూటింగ్ జోరందుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'పెద్ది' సినిమా కోసం హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో ఒక భారీ గ్రామీణ సెట్‌ను నిర్మించారు. ఈ సెట్‌లో ప్రస్తుతం కీలక షెడ్యూల్ షూటింగ్ జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ఒక హై-ఆక్టేన్ యాక్షన్ సీన్‌తో పాటు కొంత టాకీ భాగం చిత్రీకరణ జరగనుందని సమాచారం. ఈ సెట్‌లో గ్రామీణ వాతావరణాన్ని అత్యంత సహజంగా రీక్రియేట్ చేసినట్లు తెలుస్తోంది, ఇది సినిమాకు ఒక ప్రత్యేకమైన ఆకర్షణను జోడిస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. తాజాగా, సినిమా టీం సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలను సోషల్



మీడియాలో షేర్ చేసింది. ఈ చిత్రాల్లో రామ్ చరణ్‌తో పాటు దర్శకుడు బుచ్చిబాబు సానా, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ (మున్నాభాయ్ ఫేమ్) కలిసి కనిపించారు. దివ్యేందు శర్మ ఈ సినిమాతో తెలుగు సినిమాలోకి అడుగుపెడుతున్నారు, ఇది ఆయనకు తొలి తెలుగు చిత్రం కావడం గమనార్హం. 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌తో పాటు కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు, ఇది సినిమాకు మరో పెద్ద ఆకర్షణగా నిలుస్తోంది. సినిమాటోగ్రఫీని ఆర్. రత్నవేలు, ఎడిటింగ్‌ను నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్‌ను అవినాశ్ కొల్లా నిర్వహిస్తున్నారు. 'పెద్ది' ఒక రస్టిక్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమా 1980ల నాటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నేపథ్యంలో సాగుతూ, క్రీడల ద్వారా సమాజాన్ని ఏకం చేసే ఒక యువకుడి కథను చెబుతుందని తెలుస్తోంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో క్రికెటర్‌గా కనిపించనున్నారు, ఆయన రగ్గడ్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ ఆస్ట్రేలియాలో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నట్లు సమాచారం.

## 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జూన్‌లో ప్రారంభం

మోస్ట్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' జూన్ నుంచి రెగ్యులర్ షూట్ ప్రారంభం కానుంది. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది కంప్లీట్ రీలోడెడ్, రీ ఇమాజిన్డ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి కమర్షియల్ మాస్ అవతార్ లో అలరించబోతున్నారు. ఇది అభిమానులకే కాదు, యావత్ ప్రేక్షకులకు హై-ఓక్టేన్ కథనంతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆశుతోష్ రానా, నవాబ్ షా, 'కేజీఎఫ్' ఫేమ్ అవినాష్, గౌతమి, నాగ మహేశ్, టెంపర్ వంశీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు, యంగ్ డైనమైట్ ఉజ్వల్ కుల్కర్ణీ ఎడిటర్. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫ్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లే క.దశరథ్, రమేష్ రెడ్డి అందిస్తున్నారు, ప్రవీణ్ వర్మ, చంద్రమోహన్ అడిషినల్ రైటర్స్. ప్రొడక్షన్ డిజైన్‌ను అవార్డ్ విన్నింగ్ ఆనంద్ సాయి అందిస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756